నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
వరంగల్
శుక్రవారం | ఏప్రిల్ 5, 2024 | www.navatelangana.com

విధులు అప్రమత్తంగా నిర్వహించాలి : వరంగల్ సీపీ అంబర్ కిషోర్‌ఝా

నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి

పార్లమెంటు ఎన్నికలు సమీపిస్తున్నందునా అప్రమత్తంగా విధులను నిర్వహించాలని వరంగల్ పోలీసు కమిషనర్ అంబర్ కిషోర్‌ఝా తెలిపారు. గురువారం పోలీసు కమిషనరేట్‌లో పోలీసు స్టేషన్లలో విధులను నిర్వహిస్తున్న బ్లూకోల్ట్ సిబ్బందితోపాటు సెక్టార్ విభాగం ఎస్సైలతో ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో పోలీసు కమిషనర్ బ్లూకోల్ట్స్ సిబ్బంది నిర్వహించిన విధులపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా పరిశీలించడంతో పాటు వారికి అప్పగించిన విధుల తీరుతెన్నులపై ఆరాతీశారు. ఈ సందర్భంగా పోలీసు కమిషనర్ అంబర్ కిషోర్ ఝా మాట్లాడుతూ ఫిర్యాదురావడంతో క్షణాల్లో స్పందించాల్సిన బాధ్యత బ్లూకోల్ట్స్ సిబ్బందిపై వుందని, వచ్చిన ఫిర్యాదులపై క్షేత్రస్థాయిలో నిజాయితీతో దర్యాప్తు చేసిన స్టేషన్ అధికారికి పూర్తి నివేదిక అందచేయడం ద్వారా బాధితులకు తగు న్యాయం కలుగుతుందన్నారు. బ్లూకోల్ట్స్ సిబ్బంది తమ పరిధిలో ముందస్తు సమాచారాన్ని సేకరించాల్సి వుంటుందని, ఇలాంటి ముందస్తు సమాచారం అధికారులకు చేరవేయడం ద్వారా నేరాల నియంత్రణతోపాటు శాంతిభద్రతలను పరిరక్షించుకోవచ్చన్నారు. ముఖ్యంగా త్వరలో జరుగబోయే ఎన్నికలను దృష్టిలో వుంచుకొని నిబద్దతతో విధులు నిర్వహించాల్సి వుంటుందని, సిబ్బంది పనితీరుపై అధికారుల దృష్టి వుంటుందన్నారు. ఈ సమావేశంలో అదనపు డిసిపి (అడ్మినిస్ట్రేషన్) రవి, ఏసిపిలు జితేందర్‌రెడ్డి, జనార్ధన్‌రెడ్డి, ఇన్స్‌పెక్టర్ సంతోష్, శ్రీనివాస్‌రెడ్డి ఇతర పోలీసు అధికారులు పాల్గొన్నారు.



ఈవీఎంల కేటాయింపు ప్రక్రియ పూర్తి : కలెక్టర్ ప్రావీణ్య



నవతెలంగాణ-కాశిబుగ్గ

వరంగల్ జిల్లాలోని వరంగల్ తూర్పు, నర్సంపేట, వర్ధన్నపేట నియోజకవర్గాలకు సంబంధించిన ఎలక్ట్రానిక్ ఓటింగ్ మిషన్స్ (ఈవీఎం) కేటాయింపు ప్రక్రియ పూర్తి చేసినట్లు వరంగల్ జిల్లా కలెక్టర్ ప్రావిణ్య తెలిపారు. ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు గురువారం ఏనుమాముల మార్కెట్ యార్డులోని జిల్లా వేర్‌హౌస్ గోడౌన్ నెంబర్ 12ను జిల్లా ఎన్నికల అధికారి అదనపు కలెక్టర్ సంధ్యారాణి, ఎన్నికల అధికారులు, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో తెరచి మొదటి రాండమైజేషన్ చేయబడిన ఈవీఎంలను (బ్యాలెట్ యూనిట్లు, కంట్రోల్ యునిట్లు, వీవీప్యాట్లు)ను వరంగల్ తూర్పు నియోజకవర్గానికి ఏనుమాముల మార్కెట్ యార్డ్‌లోని 11వ నంబర్ గోడౌన్‌కు, వర్ధన్నపేటకు కేటాయించిన ఈవీఎంలు ఏనుమాముల మార్కెట్ యార్డ్ లోని 17ఏ నంబర్ గోడౌన్ కు, నర్సంపేటకు సంబంధించిన ఈవీఎంలను నర్సంపేట వ్యవసాయ మార్కెట్ యార్డ్ లోని ప్రత్యేక స్ట్రాంగ్‌రూమ్‌లకు తరలించి వాటిని పటిష్టమైన భద్రత, రక్షణలో ఉంచుతామని పోలింగ్ కేంద్రాలకు ఈవీఎంల కేటాయింపు కోసం రానున్న కాలంలో మరింత ర్యాండమైజేషన్ చేస్తామని కలెక్టర్ చెప్పారు. ఎన్నికల నియమ నిబంధనలు పాటిస్తూ, మొత్తం ప్రక్రియను పకడ్బందీగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ సంధ్యారాణి, జిల్లా మార్కెటింగ్ అధికారి ప్రసాద రావు, కలెక్టరేట్ ఎన్నికల పర్యవేక్షకులు విశ్వ నారాయణ, ఉప తహసీల్దార్ రంజిత్, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు బీఎస్పీ, ఐ ఎన్ సి, టిడిపి, సిపిఎం, బిఆర్ఎస్ ల నుండి అనిల్ కుమార్, రాజేష్, లక్ష్మణ్ బాబురావు, బిక్షపతి, తదితరులు పాల్గొన్నారు.

నయీంనగర్ పెద్దమోరీ కూల్చివేతతో ట్రాఫిక్ మళ్లింపు

నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి

హన్మకొండ నయీంనగర్ పెద్ద మోరీని శుక్రవారం మున్సిపల్ అధికారులు కూల్చివేస్తున్నందునా 3 నెలలపాటు రాకపోకలను మళ్లించనున్నట్లు వరంగల్ పోలీసు కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ఒక ప్రకటనలో తెలిపారు. పెద్దమోరీని కూల్చి దానిస్థానంలో రూ.8.5 కోట్లతో కొత్త బ్రిడ్జిని నిర్మించనున్నారు. ఈ రహదారిపై వెళ్లే వాహనదారులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా శుక్రవారం నుండి రాకపోకలను మళ్లిస్తున్నట్లు తెలిపారు. కరీంనగర్ నుండి ఖమ్మం, నర్సంపేట, వరంగల్ వైపుకు వెళ్లాల్సిన భారీవాహనాలు కెయుసి జంక్షన్ నుండి పెగడపల్లి డబ్బాలు, పెద్దమ్మగడ్డ, ఆటోనగర్ మీదుగా వరంగల్‌కు వెళ్లాల్సి వుంటుందని పేర్కొన్నారు. కరీంనగర్ నుండి వచ్చేటువంటి ఆర్టీసి బస్సులు కెయుసి జంక్షన్ నుండి పెగడపల్లి డబ్బాలు, పెద్దమ్మగడ్డ, ములుగురోడ్డు జంక్షన్, అమృత జంక్షన్, హన్మకొండ చౌరస్తా మీదుగా బస్టాండ్‌కు చేరుకుంటాయని తెలిపారు. ఖమ్మం నుండి కరీంనగర్ వైపు వెళ్లాల్సిన భారీ వాహనాలు ఉర్సుగుట్ట, కడిపికొండ, మడికొండ, ఓఆర్ఆర్ మీదుగా వెళ్లాలని చెప్పారు. వరంగల్, నర్సంపేట వైపు నుండి కరీంనగర్ వైపుకు వెళ్లాల్సిన భారీ వాహనాలు ఎంజిఎం జంక్షన్, ములుగు రోడ్డు జంక్షన్, పెద్దమ్మగడ్డ, పెగడపల్లి డబ్బాలు, కెయుసి జంక్షన్ మీదుగా వెళ్లాలని కోరారు. హన్మకొండ నుండి కరీంనగర్ వైపు వెళ్లే ఆర్టీసి బస్సులు హన్మకొండ చౌరస్తా, అమృత జంక్షన్, ములుగు రోడ్డు జంక్షన్, పెద్దమ్మగడ్డ, పెగడపల్లి డబ్బాలు, కెయుసి జంక్షన్ మీదుగా వెళ్లాలని కోరారు.

స్నేహితుడి కుటుంబానికి ఆర్థిక సహాయం



నవతెలంగాణ-నర్సంపేట

బాల్య మిత్రుడి కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసి స్నేహితులు ఔధార్యాన్ని చాటుకున్నారు. చెన్నారావుపేట మండలం కోనాపురం గ్రామానికి చెందిన దొంతి రవి కుమార్‌రెడ్డి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. రవికుమార్‌రెడ్డి భార్య భవాని, ఐదేళ్లలోపు ఇద్దరు పిల్లలు, తల్లి భాగ్యమ్మ నిరాధరణతో ఉన్నారని తెల్సుకున్న స్నేహితులు సహాయం చేసి ఆదుకోవడానికి ముందుకొచ్చారు. శ్రీ గురుకుల పాఠశాలలో 2008 ఎస్ఎస్‌సీ బ్యాచ్‌కు చెందిన రవికుమార్‌రెడ్డి స్నేహితులు, పూర్వ విద్యార్థులు కలిసి రూ.1,22,847లు విరాళాలను సేకరించారు. రవికుమార్‌రెడ్డి కూతురు చదువుతున్న పాఠశాలను స్నేహితుల బృందం తరుపున మండల మహేందర్, అల్లి రవి కుమార్ సందర్శించారు. సేకరించిన విరాళం నుంచి రూ.1 లక్ష రవి కుమార్ కూతురు ఆద్విక‌రెడ్డిపేరిట ఎల్ఐసీ డిపాజిట్ బాండ్‌ను, మిగతా రూ.25,500లు రవి కుమార్ తల్లి భాగ్యమ్మకు అందజేశారు. అమెరికాలో స్థిరపడ్డ రవికుమార్ స్నేహితులు పొగాకు నరేష్, బొంపెల్లి సుమన్, యాదాండ్ల నాగరాజు, త్రిలోక్, అర్చన, ఆస్ట్రేయాల నుంచి రజనీకర్ రెడ్డి, శ్రావణ్ కుమార్‌రెడ్డి సహాయం చేయడానికి స్పందించారని తెలిపారు. త్వరలో వారు పంపించే ఆర్థిక సహాయం కుటుంబానికి అందజేస్తామని చెప్పారు.

అక్రమ మద్యం స్వాధీనం

నవతెలంగాణ-పర్వతగిరి

ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా మద్యం విక్రయాలు నిర్వహిస్తున్న వ్యక్తి నుండి మద్యం స్వాధీనం చేసుకుని అరెస్ట్ చేసినట్లు ఎస్ఐ వెంకన్న తెలిపారు. మండలంలోని దూపతండాకు చెందిన బానోతు దయాకర్ తమ ఇన్నటి వద్ద అక్రమంగా మద్యం విక్రయాలు కొనసాగిస్తుండగా సమాచారం తెలుసుకున్న పోలీసులు ఆయన కిరాణం షాపులో అక్రమంగా మద్యం నిల్వ చేసి అధిక ధరలకు విక్రయిస్తుండగా మద్యం బాటిళ్ల సీజ్ చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించి అతని పై కేసు నమోదు చేశారు. అక్రమంగా మద్యం విక్రయిస్తే కేసునమోదు చేస్తామని ఎస్ఐ హెచ్చరించారు.

ఓటు ప్రజాస్వామ్యానికి ఆయువుపట్టు : డీసీ గొడిశాల రవీందర్



నవతెలంగాణ-వరంగల్

ఓటు అనేది ప్రజాస్వామానికి ఆయువు పట్టు అని జీడబ్ల్యుఎంసీ కాజీపేట సర్కిల్ డిప్యూటీ కమిషనర్ గొడిశాల రవీందర్ అన్నారు. లోక్‌సభ ఎన్నికల నేపథ్యంలో ప్రజల్లో ఓటుహక్కు వినియోగం ప్రాముఖ్యతపై స్వీప్-2024 కార్యక్రమం గురువారం బల్దియా ప్రధాన కార్యాలయం సమావేశ మందిరంలో నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మ ఆదర్శ పాఠశాలల చైర్ పర్సన్‌లకు నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో బల్దియా ఉన్నతాధికారులు ఓటు వేయడం వల్ల కలిగే ప్రయోజనాలను వివరించారు. ఈ సందర్భంగా డిప్యూటీ కమిషనర్ గొడిశాల రవీందర్ మాట్లాడుతూ ఓటు మన భవితవ్యాన్ని నిర్ణయిస్తుందని, ఓటు వినియోగాన్ని సామాజిక బాధ్యతగా భావించి ఓటు వేయాలని సమర్ధవంతమైన నాయకులను ఎన్నుకోవడం ద్వారా మాత్రమే అభివృద్ధి జరుగుతుందని, క్షేత్రస్థాయిలో అమ్మ ఆదర్శ పాఠశాలల చైర్‌పర్సన్‌లు ప్రజలను చైతన్యపరిచి ఓటుహక్కు ప్రయోజనాలను వివరించి పోలింగ్‌శాతం పెంచడానికి కృషి చేయాలన్నారు. ఈ సందర్భంగా ఓటుహక్కు వినియోగంపై ప్రతిజ్ఞ నిర్వహించారు.

ఈ కార్యక్ర మంలో ఈఈ రాజయ్య, డిఎంసి రజిత, రాణి, టిఎంసి రమేష్, డీఈలు శివానంద్, ఏఈలు హరికుమార్, విజయలక్ష్మి, శ్రీకాంత్, మేనక, వెంకటేశ్వర్లు, రామన్న తదితరులు పాల్గొన్నారు.

వరంగల్ మార్కెట్‌కు ఐదురోజులు సెలవు

నవతెలంగాణ-కాశిబుగ్గ

వరంగల్ ఏనుమాముల వ్యవసాయ మార్కెట్ కు నేటి నుండి వరుసగా ఐదు రోజులపాటు సెలవు ఉన్నట్లు మార్కెట్ కమిటీ ఉన్నతశ్రేణి కార్యదర్శి సంగయ్య తెలిపారు. శుక్రవారం బాబు జగ్జీవన్ రామ్ జయంతి, శనివారం వారాంతపు యార్డ్ బంద్, ఆదివారం వారాంతపు సెలవు, సోమవారం అమావాస్య, మంగళవారం ఉగాది పండగ సందర్భంగా వరుసగా ఐదు రోజుల పాటు (ఈనెల 5,6,7,8,9 తేదీలలో) మార్కెట్ యార్డు బంధు ఉంటుందని ఆయన తెలిపారు. తిరిగి ఈనెల 10న బుధవారం నుండి మార్కెట్లో క్రయ విక్రయాలు తిరిగి యధావిధిగా ప్రారంభమవుతాయన్నారు. బంద్ రోజుల్లో రైతులు తమ పంట సరుకులను మార్కెట్ కు తరలించి ఇబ్బందులకు గురికావద్దని ఆయన కోరారు.

ధాన్యం కొనుగోలు కేంద్రాల్లోనే గిట్టుబాటు ధర

నవతెలంగాణ-పర్వతగిరి



ధాన్యం కొనుగోలు కేంద్రాలతోనే రైతులకు గిట్టుబాటు ధర లభిస్తుందని ఎంపీడీవో శంకర్, ఐకెపి ఏపిఎం తోటకూరి కృష్ణమూర్తి అన్నారు. మండలంలోని గ్రామ సంఘాల ఆధ్వర్యంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని వారు ప్రారంభించారు. అలాగే మండలంలోని చౌటపల్లి, టి.సోమారం, కల్లెడ, రావూరు, అన్నారం షరీఫ్, దౌలత్‌నగర్ గ్రామాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆరుగాలం కష్టపడి పనిచేసి పండించిన పంటలకు గిట్టుబాటు ధర పొందడం కోసం ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసిందని తెలిపారు. రైతులు దళారులు చేతిలో మోసపోకుండా పూర్తి స్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీసీలు సుధాకర్, రమాదేవి, కాంతయ్య, రవీందర్, రాజు, ఎస్‌హెచ్‌జీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలల్లో మరమ్మతులు సత్వరమే పూర్తి చేయాలి

- వరంగల్ జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య

నవతెలంగాణ-వరంగల్

వేసవి సెలవులు ముగిసేలోగా జిల్లాలోని ఆయా పాఠశాలల్లో మరమ్మతు పనులు సత్వరమే పూర్తి చేయాలని జిల్లాకలెక్టర్ పి.ప్రావీణ్య ఆదేశించారు. అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీల ఏర్పాటు, మౌలిక వసతుల కల్పన, పనులు చేయించే విధానంపై గురువారం జిల్లా కలెక్టరేట్‌లో డీఈవో వాసంతి, డీఆర్డీఓ కౌసల్య దేవిలతో కలసి కలెక్టర్ సంబంధిత అధికారులతో సమీక్షించి సమర్ధవంతంగా నిర్వహించుటకు దిశానిర్దేశం చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి ప్రభుత్వ పాఠశాలల్లో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీలను ఏర్పాటు చేయాలని, కమిటీకి మహిళాసంఘం నాయ కురాలు అధ్యక్షురాలిగా, ప్రధానోపాధ్యాయులు మెంబర్ కన్వీనర్‌గా ఉంటారన్నారు. రెండేళ్లపాటు కొనసాగే కమిటీలో విద్యార్థుల తల్లులను సభ్యులుగా ఎంపిక చేయాలన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో 645 పాఠశాలలు ఉండగా 602 పాఠశాలల్లో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీలు ఏర్పాటు చేశారు. అమ్మ ఆదర్శ కమిటీపేరిట జాతీయ బ్యాంకులో ఖాతా తెరవాలని సూచించారు.

పాఠశాలల్లో విద్యార్థులకు కావలసిన మౌళిక వసతుల నివేదికను రూపొందించి వాటిని సమకూర్చుకోవాలన్నారు. తరగతి గదిలో ఎల్ఈడి లైట్లు, ఫ్యాన్లు అమర్చాలన్నారు. వేసవి సెలవుల తరువాత విద్యార్థులు మళ్ళీబడులకు వచ్చే సరికి పాఠశాలల్లో మార్పు రావాలన్నారు. అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీలు రూ. 25వేల వరకు ఎమర్జెన్సీ నిధులు వినియోగించి మౌలిక పనులు మే 13 లోగా, మిగిలిన పనులు జూన్ మొదటి వారంలోగా 100 శాతం పూర్తి చేయాలన్నారు. పాఠశాలలో చేపట్టిన పనులకు రూ.1 లక్ష వరకు ఎంపీడీవో పరిశీలించి బిల్లులు చెల్లిస్తారని, లక్ష కుపైగా పనులకు ఎంబుక్‌లను పరిశీలించి జిల్లా కలెక్టర్ ద్వారా చెల్లించడం జరుగుతుందని, అవసరమైన నిధులు అందుబాటులో ఉన్నాయన్నారు. ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల ఏకరూప దుస్తులుకుట్టే బాధ్యతను స్వయం సహాయక సంఘాలకు, స్థానిక టైలర్ లకు కేటాయించాలని తెలిపారు. విద్యార్థుల సంఖ్య ఆధారంగా విద్యార్థుల యూనిఫామ్ కుట్టే సామర్థ్యం కలిగిన మహిళా సంఘాల ను గుర్తించి ఆర్డర్ ఇవ్వాలని విద్యాశాఖ అధికారులకు సూచించారు. పాఠశాలలో తాగునీటి సౌకర్యంతో పాటు తరగతి గదుల మరమ్మతులు, టాయిలెట్స్‌ను వినియోగంలోకి తీసుకురావడం, బాలికల కోసం అదనపు టాయిలెట్ల నిర్మాణం, విద్యుత్ వసతుల కల్పన బాధ్యతలను పాఠశాలల పునఃప్రారంభం నాటికి అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీల ద్వారా పూర్తిచేయాలని కలెక్టర్ స్పష్టం చేశారు.



ఈ సమావేశంలో టీఎస్‌ఈడబ్ల్యూ ఐడీసీ ఈఈలు దేవేందర్, నరేందర్‌రెడ్డి, పీఆర్ ఈఈ ఇజ్జగిరి, ట్రైబల్ వెల్ఫేర్ ఈఈ వీరభద్రం, జీడబ్ల్యూఎంసీ ఈఈ శ్రీనివాస్, మెప్మా డీపీఎం రేణుక, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

మాదిగల ప్రధాన శత్రువు కాంగ్రెస్



నవతెలంగాణ-కాశిబుగ్గ

ఎస్సీ రిజర్వుడు పార్లమెంటు స్థానాలలో 80శాతం ఉన్న మాదిగలకు ఒక్క సీటు కూడా కేటాయించని కాంగ్రెస్ పార్టీ మాదిగలకు ప్రధాన శత్రువుగా మిగిలిందని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు, తూర్పు నియోజకవర్గ ఇన్చార్జ్ జన్ను దినేష్ మాదిగ అన్నారు. గురువారం 17వ డివిజన్ ప్రతాప్‌నగర్‌లో జిల్లా అధ్యక్షుడు కట్ల రాజశేఖర్ అధ్యక్షతన ఎమ్మార్పీఎస్, ఎంఎస్పి అనుబంధ సంఘాల సమావేశాన్ని నిర్వహించగా దినేష్ హాజరై మాట్లాడుతూ మాదిగలను మోసం చేసిన కాంగ్రెస్ పార్టీని పార్లమెంటు ఎన్నికల్లో చిత్తుగా ఓడించాలని ఆయన పిలుపునిచ్చారు. ఈనెల 7న జరగబోయే ఎమ్మార్పీఎస్, ఎంఎస్పి అనుబంధ సంఘాల వరంగల్ పార్లమెంటు సదస్సుకు ముఖ్య అతిథిగా ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణమాదిగ హాజరవుతున్నందున మాదిగలు భారీ సంఖ్యలో హాజరై జయప్రదం చేయాలని ఆయన కోరారు. సమావేశంలో కోట రాజు, గంగారపు మల్లన్న, ఇసంపల్లి రాజు, బిర్రు చిన్నమహేందర్, మామునూరి అనిల్, క్రాంతి, నరేందర్, యోగి పాల్గొన్నారు.

బీజేపీకి ఓటు వేస్తే మనుధర్మ శాస్త్రానికి మద్దతే : డీహెచ్‌పీఎస్



నవతెలంగాణ-వరంగల్

బీజేపీకి ఓటేస్తే మనుధర్మ శాస్త్రానికి మద్దతు ఇచ్చినట్లే అని డీహెచ్‌పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మారుపాక అనిల్ కుమార్ అన్నారు. వరంగల్ శివనగర్ తమ్మెర భవన్‌లో గురువారం దళిత హక్కుల పోరాట సమితి వరంగల్ జిల్లా కౌన్సిల్ సమావేశం సంఘీ ఎలేందర్ అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన అనిల్‌కుమార్ మాట్లాడుతూ బీజేపీ,మోడీ నేతృత్వంలో అధికారంలోకి వచ్చాక దేశంలో మత సామరస్యం తీవ్రంగా దెబ్బతిందన్నారు. దళితులపై దాడులు పెరగడంతో పాటు లౌకిక దేశాన్ని హిందూ రాజ్యాంగ మార్చడానికి కేంద్రంలోని మోడీ ప్రభుత్వం శరవేగంగా పావులు కదుపుతుందన్నారు. పౌరసత్వ చట్టాన్ని వెంటనే అమలు చేస్తామని చెప్పడం వరకు ఆ పోకడలు స్పష్టంగా కనిపిస్తున్నాయన్నారు. ప్రజలలో మత ప్రతిపాదికన చీలికలు తెచ్చి మతం ప్రజల వ్యక్తిగత జీవితాల నుండి రాజకీయాల్లోనికి చొరబడడం మూలంగా ప్రజల మధ్య సౌభ్రాతృత్వం తీవ్రంగా దెబ్బతింటదని ప్రజాస్వామ్య ఉనికికే ప్రమాదం ఉందన్నారు.

ఈ సమావేశంలో డీహెచ్‌పీఎస్ వరంగల్, హనుమకొండ జిల్లాల ప్రధాన కార్యదర్శులు జన్ను రవి, రొంటాల దేవ, ఖిలావరంగల్ మండల కార్యదర్శి రాచర్ల రాజేందర్, వరంగల్ మండల కార్యదర్శి జన్ను శంకర్, జిల్లా నాయకులు హరిబాబు, పైడి, కోటి తదితరులు పాల్గొన్నారు.

మృతుడు అశోక్ కుటుంబానికి అండగా ఉంటాం : ఎమ్మెల్యే నాగరాజు

నవతెలంగాణ-కాశిబుగ్గ

ప్రభుత్వ ఉద్యోగం రాలేదని ఆత్మహత్య చేసుకున్న అశోక్ కుటుంబానికి అండగా ఉంటామని వర్ధన్నపేట ఎమ్మెల్యే కె.ఆర్ నాగరాజు అన్నారు. గురువారం 14వ డివిజన్ ఎన్టీఆర్ నగర్ లో అశోక్ భౌతిక దేహానికి ఎమ్మెల్యే నాగరాజు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం అశోక్ కుటుంబ సభ్యులను పరామర్శించి, ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూ చదువుకున్న యువత ప్రభుత్వ ఉద్యోగం రాలేదని ఆత్మహత్యలకు పాల్పడవద్దని, ప్రభుత్వ ఉద్యోగంపైనే ఆధారపడకుండా ప్రైవేట్, స్వయం ఉపాధిద్వారా ఎదగాలన్నారు. ఉన్నత చదువులు చదివిన అశోక్ ఆత్మహత్యకు పాల్పడడం బాధాకరమని, ఆయన కుటుంబాన్ని ప్రభుత్వం తరఫున అన్ని విధాలా ఆదుకుంటామని హామీ ఇచ్చారు. ఈ పరామర్శ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ప్రభాకర్ గౌడ్, బుచ్చిరెడ్డి, పోలెపాక అశోక్, కార్పొరేటర్ తూర్పాటి సులోచన సారయ్య, డివిజన్ అధ్యక్షుడు సయ్యద్ ఇంతియాజ్, అడుప మహేష్, అడిగొప్పుల సాంబేశ్వర్, ఈర్ల రాజేందర్, పిట్ట నగేష్, ఆర్యూర్ కుమార్, ఈర్ల రాజు, శెంకేషి వీరస్వామి, బొల్లం నరేష్, భారత్, సుధీర్, ప్రశాంత్ పాల్గొన్నారు.



యువతకు స్ఫూర్తి సుధాకర్..

ఎల్ఎల్‌బీ చదివి కూడా స్వయంకృషితో టీ హోటల్ ఏర్పాటు చేసి మంచి పేరు సంపాదించుకున్న రావుల సుధాకర్ యువతకు స్ఫూర్తిదాయకమని వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు అన్నారు. ఏనుమాముల వ్యవసాయ మార్కెట్ ముందు గల సుధాకర్ హోటల్ కు గురువారం ఎమ్మెల్యే నాగరాజు వెళ్లి తేనీటిని సేవించారు. సుధాకర్ స్వయంకృషితో ఎదగడమే కాకుండా మరో నలుగురికి ఉపాధి కల్పించడం పట్ల ఆయన్ను అభినందించారు. అనంతరం స్థానిక ప్రజానీకంతో మాట్లాడి సమస్యలు అడిగి తెలుసుకున్నారు.

గ్రామాల్లో తాగునీటి ఎద్దడిలేకుండా చర్యలు తీసుకోవాలి : ఎంపీడీవో కల్పన

నవతెలంగాణ-దామెర

మండలంలోని 14 గ్రామాల్లో నీటిఎద్దడి లేకుండా చూడాలని గ్రామపంచాయతీ కార్యదర్శులను ఎంపీడీవో గుమ్మడి కల్పన ఆదేశించారు. గురువారం మండల కేంద్రంలో గ్రామ కార్యదర్శులు, ఏఈ ఆర్డబ్ల్యూఎస్, ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్లతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఎంపీడీవో మాట్లాడుతూ ఉపాధిహామీ పనులు జరిగే చోట మంచినీటి వసతి కల్పించాలని ప్రథమ చికిత్స పెట్టెను ఏర్పాటు చేయాలని, ఓఆర్ఎస్ ప్యాకెట్లను అందుబాటులో ఉంచాలని తెలిపారు. ప్రభుత్వం ఇటీవల ఉపాధి హామీ కూలీల కు రోజువారి వేతనాన్ని రూ.272ల నుండి రూ.300లకు పెంచిందని కూలీలకు వివరించాలని తెలిపారు. మిషన్ భగీరథ ద్వారా అందుతున్న నీటిని గ్రామాల్లో సరఫరా చేయాలని ఎక్కడైనా పైపులైన్లు



లీకేజీ ఉన్నచో వెంటనే వాటిని మరమ్మతులు చేసి నీటిని అందించాలని తెలిపారు. పాడైపోయిన చేతిపంపులు ఉన్నచో వాటిని వెంటనే మరమ్మతులు చేసి వినియోగంలోకి తీసు కొని రావాలని తెలిపారు. ఏ గ్రామంలో కూడా ప్రజలు నీటి కొరతతో ఇబ్బంది పడకూడదని ఆమె వారికి సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ రంగాచారి, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ, ఏపీఓ శారద, కార్యదర్శులు, ఉపాధిహామీ టెక్నికల్ అసిస్టెంట్లు, ఫీల్డ్అసిస్టెంట్లు పాల్గొన్నారు.

‘ఉపాధి’లో టెక్నికల్ అసిస్టెంట్‌లకు లేని ‘హామీ’

- వేతనాల్లో తీవ్ర జాప్యం.. ఒత్తిడితో ఇబ్బందులు
- కొత్తగూడలో గుండెపోటుతో టీఏ మృతి
- ఆందోళనలో సాంకేతిక సిబ్బంది



నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి

ఉపాధిహామి పథకంలో గత రెండు నెలలుగా టెక్నికల్ అసిస్టెంట్లకు వేతనాలు ఇవ్వలేదు. రెండేళ్ల క్రితం ఈ పథకంలో క్షేత్రస్థాయిలో పనిచేసిన 'మేట్'లను తొలగించడంతో వారు చేసే పనులు టెక్నికల్ అసిస్టెంట్లు చేయాల్సిన పరిస్థితి ఏర్పడింది. రాష్ట్రవ్యాప్తంగా 2,024 మంది టెక్నికల్ అసిస్టెంట్లున్నారు. వీరికి గత రెండునెలలుగా వేతనాలు చెల్లించలేదు. 'మేట్'లను తొలగించిన నేపథ్యంలో మస్టర్లు నమోదు చేయడం వరకే ఫీల్డ్ అసిస్టెంట్లు చేయగలుగుతున్నారు. దీంతో పనిభారాన్ని టెక్నికల్ అసిస్టెంట్లపై అధికారులు మోపుతుండడం ఇబ్బందికరంగా మారింది. ఈ క్రమంలో అధికారుల ఒత్తిళ్లతో తాజాగా రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధిశాఖ మంత్రి సీతక్క సొంత నియోజకవర్గం మహబూబాబాద్ జిల్లా ములుగులోని కొత్తగూడ మండలంలో నాగార్జున అనే టెక్నికల్ అసిస్టెంట్ గుండెపోటుతో మృతిచెందాడు. అధికారులు ఒత్తిళ్లు తేవొద్దని, వెంటనే వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేస్తున్నారు.

ఉపాధి హామి పథకంలో పనిచేస్తున్న టెక్నికల్ అసిస్టెంట్లు, ఇతర సిబ్బందిపై అధికారులు తీవ్ర ఒత్తిళ్లకు గురిచేస్తుండడంతో సిబ్బంది అనారోగ్యంపాలై మృత్యువాతపడుతున్నారు. హన్మకొండ జిల్లాలోని కమలాపూర్ మండలంలో సంతోష్ అనే టెక్నికల్ అసిస్టెంట్ మూడు నెలల క్రితం అనారోగ్యంపాలై మృతిచెందారు. తాజాగా రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధిశాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క సొంతనియోజకవర్గం ములుగులోని కొత్త గూడ మండలంలో నాగార్జున అనే టెక్నికల్ అసిస్టెంట్ మంగళవారం గుండెపోటుతో మృతిచెందడంతో సిబ్బందిలో తీవ్రఆందోళన వ్యక్తమవుతుంది. బుధవారం నాగార్జున మృతికి నిరసిస్తూ సిబ్బంది నిరసన వ్యక్తం చేశారు.

అధికారుల ఒత్తిళ్లు

ఉపాధి హామి పథకంలో రెండేళ్ల క్రితం 'మేట్'లను రాష్ట్రవ్యాప్తంగా తొలగించాక గ్రామస్థాయిలో కూలీలు చేసే పనులను పర్యవేక్షించడంలో పనిభారం పెరిగింది. ఈ పనిభారాన్ని అధికారులు టెక్నీకల్ అసిస్టెంట్లను టార్గెట్ చేసి వారిపై మోపుతుండడంతో సిబ్బంది మానసిక ఆందోళనకు గురై అనారోగ్యం పాలై మృత్యువాతపడుతున్నారు. ఉమ్మడి వరంగల్ జిల్లాలోని హన్మకొండ జిల్లా కమలాపూర్‌లో సంతోష్, మహబూబాబాద్ జిల్లా కొత్తగూడ మండలంలో నాగార్జున అనే టెక్నికల్ అసిస్టెంట్లు అనారోగ్యంపాలై మృత్యువాతపడడం సిబ్బందిలో ఆందోళన కలిగించింది. ఉపాధి హామి పథకంలో ప్రతిరోజు 300 మందికిపైగా కూలీలతో పనులు చేయించాలని, ఎక్కువ వేతనం వచ్చేలా చపనిచేయించాలని అధికారులు సిబ్బందిపై తీవ్ర ఒత్తిడి పెంచుతున్నారు. రోజు కూలీలు 2 లేదా 2.20 గంటల మేరకు మాత్రమే పనిచేస్తారు. గ్రామస్థాయిలో వ్యవసాయ పనులు చేయడానికి కూడా కూలీలు వెళ్తుండడంతో 200 మంది కంటే ఎక్కువ మంది కూలీలు ఈ పనులకు రావడం లేదు. దీంతో అధికారులు క్షేత్రస్థాయిలో ఉన్న సిబ్బందిని వేధిస్తున్నారు. దీంతో సిబ్బందిలో ఆందోళన పెరిగింది.

వేధింపులతో సిబ్బందిలో ఆందోళన

ఉపాధి హామి పథకంలో అధికారుల వేధింపులతో క్షేత్రస్థాయిలో పనిచేస్తున్న ఉపాధిహామి ఫీల్డ్ అసిస్టెంట్లు, టెక్నికల్ అసిస్టెంట్లలో తీవ్రఆందోళన వ్యక్తమవుతుంది. ప్రతి మండలానికి ముగ్గురు టెక్నికల్ అసిస్టెంట్లుంటారు. క్షేత్రస్థాయిలో రెండేళ్లక్రితం మేట్‌లను తొలగించడంతో ఆ పనిభారం ఫీల్డ్అసిస్టెంట్లు, టెక్నికల్ అసిస్టెంట్లపై పడింది. గ్రామంలో పంచాయతీ కార్యదర్శులు జరుగుతున్న పనులకు సంబంధించి పర్యవేక్షణ చేయాల్సి వున్నా, ఆచరణలో వారికి పనిభారం అధికంగా వుండడంతో ఉపాధి హామి పనుల పై పర్యవేక్షణ చేయలేకపోతున్నారు.

దీంతో అధికారులు ఈ భారాన్ని టెక్నీకల్ అసిస్టెంట్లపై మోపుతున్నారు. దీని పర్యవసానంగానే సిబ్బంది మానసిక ఆందోళనకు గురై అనారోగ్యం పాలవుతుండడం వారి కుటుంబసభ్యులను కలవరపరుస్తుంది. గతంలో ఒక్క గ్రూపులో 20 మంది కూలీలుండేవారు. వీరికి ఒక మేట్ వుండి పనులను క్షేత్రస్థాయిలో పర్యవేక్షించేవారు. ఇప్పుడు గ్రూపుకు 10మంది కూలీలు మాత్రమే వుంటున్నారు. మేట్‌లను తొలగించారు. ఎక్కువ వేతనం వచ్చేలా చేయాలని, ఎక్కువ మందితో పనిచేయించాలని అధికారులు చేస్తున్న ఒత్తిడి కారణంగా అక్రమాలు జరిగే అవకాశం కల్పిస్తున్నారు. సోషల్ ఆడిట్‌లో దొరికిపోతే ఉద్యోగాలను కోల్పోవడం కిందిస్థాయి సిబ్బంది వంతవుతుంది.

వేతనాల్లో తీవ్ర జాప్యం

ఉపాధి హామి పథకంలో పనిచేస్తున్న టెక్నీకల్ అసిస్టెంట్లకు గత రెండు నెలలుగా వేతనాలు చెల్లించలేదు. క్షేత్రస్థాయిలో అధికారుల వేధింపులు, ఒత్తిళ్లను తట్టుకొని పనిచేసినా నెలానెలా వేతనాలు ఇవ్వకపోవడం పట్ల సిబ్బందిలో తీవ్ర అసంతృప్తి వ్యక్తమవుతుంది. ఫిబ్రవరి, మార్చి నెలల వేతనం నేటికీ టెక్నికల్ అసిస్టెంట్లకు చెల్లించకపోవడం గమనార్హం.

టెక్నికల్ అసిస్టెంట్లు మృత్యువాతపడుతున్న నేపథ్యంలో అధికారుల నుండి వేధింపులు లేకుండా చర్యలు తీసుకోవాలని, నెలా, నెలా వేతనాలు సక్రమంగా చెల్లించాలని సిబ్బంది డిమాండ్ చేస్తున్నారు.

అధిక పనిభారం.. వేతనాల్లో జాప్యం :
ఇ.వెంకట్రాంరెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, టెక్నికల్ అసిసోసియేషన్



ఉపాధిహామీ పథకంలో టెక్నికల్ అసిస్టెంట్లను టార్గెట్ చేసిఅధిక పని భారం పెంచడంతో అనారోగ్యం పాలవుతున్నారని, వేతనాల్లో తీవ్రజాప్యం జరుగుతుందని టెక్నీకల్ అసిస్టెంట్ల రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఇ. వెంకట్రాంరెడ్డి పేర్కొన్నారు. అధికపనిభారాన్ని ఖండిస్తూ రాష్ట్రవ్యాప్తంగా నిరసన తెలియచేస్తాం. వెంటనే వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు.

సీఎంఆర్ లక్ష్యాలను పూర్తి చేయాలి

- అడిషనల్ కలెక్టర్ ఎ. వెంకట్‌రెడ్డి

నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి



కస్టమ్ మిల్లింగ్ రైస్ (సిఎంఆర్) లక్ష్యాలను నిర్దేశించిన గడువులోపు పూర్తిచేయాలని హన్మకొండ జిల్లా అడిషనల్ కలెక్టర్ ఎ. వెంకటరెడ్డి కోరారు. కలెక్టరేట్‌లో సిఎంఆర్ లక్ష్యాలను పూర్తి రైస్ మిలర్లతో సమీక్షా సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా అడిషనల్ కలెక్టర్ మాట్లాడుతూ లక్ష్యాలను సాధించడంలో నిర్లక్ష్యంగా వ్యవహరించవద్దన్నారు. ప్రతిరోజు లక్ష్యాలకు సంబంధించిన వివరాలు పంపాల్సి వుంటుందన్నారు. ఈ సమావేశంలో డీఎస్ఓ వసంతలక్ష్మీ, జిల్లా మేనేజర్ మహేందర్, డిప్యూటీ తహశీల్దార్లు కృష్ణ, రోజారమణి, రమేష్, సత్యనారాయణ, రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షులు వెంకటేశ్వర్‌రావు, జగన్, రా రైస్, పారాబాయిల్డ్ రైస్ మిల్లర్స్ పాల్గొన్నారు.

సాఫ్ట్‌బాల్ పోటీల్లో కేజీబీవీ విద్యార్థికి బంగారు పతకం

- స్రవంతికి డీఈఓ అబ్దుల్ హై అభినందన

నవతెలంగాణ-వేలేరు



జాతీయ స్థాయి సాఫ్ట్‌బాల్ పోటీల్లో బంగారు పతకం సాధించిన వేలేరు కేజీబీవీ విద్యార్థిని స్రవంతిని హనుమకొండ డీఈవో అబ్దుల్‌హై అభినందించారు. మండ లంలోని కేజీబీవీ విద్యార్థిని స్రవంతి మార్చి 29 నుంచి ఈనెల 1వరకు మహారాష్ట్రలోని ఔరంగాబాద్‌లో జరి గిన జాతీయస్థాయి సాఫ్ట్‌బాల్ సబ్ జూనియర్ పోటీల్లో తెలంగాణ రాష్ట్ర బాలికల జట్టు తరపున పోటీల్లో పాల్గొని బంగారు పతకం సాధించింది. ఈ సందర్భంగా హన్మకొండ డిఈఓ అబ్దుల్ హై జిఇసిఓ సునీత, జిల్లా సాఫ్ట్‌బాల్ సెక్రెటరీ తాబేటి రాజేందర్‌లతో కలిసి తన కార్యాలయంలో స్రవంతిని గురువారం ఘనంగా సన్మానించారు. పీఈటి కిరణ్మయిని, పాఠశాల స్పెషల్ ఆఫీసర్ శ్రవంతి, పాఠశాల సిబ్బంది సేవలను అభినందించారు.

శ్రీ కాకతీయ కిడ్నీ మల్టీస్పెషల్టి హాస్పిటల్ ప్రారంభం

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా



నూతనంగా నిర్మించిన బస్టాండ్‌రోడ్‌లోని శ్రీ కాకతీయ కిడ్నీ మల్టీస్పెషల్టి హనుమకొండ డిఎం హెచ్ఓ సాంబశివరావు గురు వారం రిబ్బన్‌కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా హాస్పటల్ చైర్మన్ డాక్టర్ పి.కుమారస్వామి మాట్లాడుతూ తక్కువ ధరలో నాణ్యమైన వైద్యం ప్రజలకు అందించాలనే ఉద్దేశంతో కాకతీయ కిడ్నీ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్‌ను ప్రారంభించడం జరిగిందన్నారు. ఈ హాస్పిటల్ ఆధ్వర్యంలో ప్రతినెల మొదటి ఆదివారం డ యాలసిస్ పేషెంట్లకు ఉచిత ఓపి చూడడంతో పాటు సగంధరకే వైద్య పరీక్షలు నిర్వహించనున్నామన్నారు. హాస్పిటల్ ప్రారంభం సందర్భంగా యాజమాన్యం డాక్టర్ పి. కుమారస్వామి, డాక్టర్ స్వాతికి ప్రముఖ వైద్యులు డాక్టర్ కాశీప్రసాద్, డాక్టర్ వెంకటరమణ తదితరులు శుభాకాంక్షలు తెలిపారు.

అదుపుతప్పి చెట్టును ఢీకొన్న ఆటో

నవతెలంగాణ-చెన్నారావుపేట

అతి వేగంతో వస్తున్న కారును తప్పించే క్రమంలో అదుపుతప్పి చెట్టును ఢీకొనడంతో డ్రైవర్‌కు గాయాలయ్యాయి. స్థానికుల కథనం మేరకు వివరాలిలా ఉన్నాయి. మండల పరిధిలోని పాత మొగ్గుంపురం శివారు ఆర్అండ్‌బి ప్రధాన రహదారిలో లెవెల్ బ్రిడ్జి వద్ద వేగంగా వస్తున్న కారును తప్పించే క్రమంలో ప్రమాదవశాత్తు ఒక్కసారిగా అదుపుతప్పి నెక్కొండ-నర్సంపేట ప్రధాన రహదారి లో లెవెల్ బ్రిడ్జి పక్కనే ఉన్న చెట్టును ఢీకొడంతో ఆటో నుజ్జునుజ్జయి డ్రైవర్ తీవ్రగాయాలైనట్లు తెలిపారు. హుటి హుటిన సంఘటన స్థలానికి చేరుకున్న స్థానికులు చెట్టు ఇరుక్కున్న ఆటో డ్రైవర్ ను రక్షించి వేరే వాహనంలో ఆస్పత్రికి తరలించారు.

మృతురాలి కుటుంబానికి ఎమ్మెల్యే పరామర్శ

నవతెలంగాణ-పర్వతగిరి



మండల కేంద్రంలోని దేవిలాల్ తండాలో గుగులోత్ లక్ష్మి గురువారం అనారోగ్యంతో మరణించగా ఆమె కుమారులు బాలు నాయక్, రాములు నాయక్, చందు నాయక్, వీరన్ననాయక్ లను వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్.నాగరాజు పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఎమ్మెల్యే వెంట డీసీసీ ఉపాధ్యక్షుడు పిన్నింటి అనిల్‌రావు, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు జాటోత్ శ్రీనివాస్‌నాయక్, మండల ఎస్టీసెల్ అధ్యక్షుడు భాస్కర్‌నాయక్, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే

మండలం లోని గోరుగుట్ట తండాలో బానోత్ అశ్విని-గణేష్‌ల వివాహం, శ్రీనగర్ ఎంఎస్‌గార్డెన్స్‌లో బెల్లం ప్రశాంత్-ఐశ్వర్యల వివాహ కార్యక్రమంలో ఎమ్మెల్యే నాగరాజు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ సింగులాల్, జిల్లా ఉపాధ్యక్షుడు అనిల్‌రావు, పార్టీ అధ్యక్షుడు శ్రీనివాస్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

అదృశ్యమైన విద్యార్థి తల్లిదండ్రులకు అప్పగింత

నవతెలంగాణ-చెన్నారావుపేట

సిద్ధార్థ పాఠశాల హాస్టల్ విద్యార్థి పాఠశాల నుంచి అదృశ్యమైనట్లు వచ్చిన కథనాలకు ఎట్టకేలకు విద్యార్థి గణేష్ ఆచూకీ కనుగొని తల్లిదండ్రు లకు అప్పగించినట్లు ఎస్సై గూడ అరుణ్ తెలిపారు. గురువారం ఎస్సై తెలిపిన వివరాలు ప్రకారం మహబూబాద్ జిల్లా గూడూరు మండలం కోబాలతండాకు చెందిన బోడ వెంకన్న కుమారుడు గణేష్ మండల కేంద్రంలోని సిద్ధార్థ గురుకులం హాస్టల్లో ఉండి చదువుకోవడం ఇష్టం లేక పాఠశాల నుండి హైదరాబాదులో నివసిస్తున్న గణేష్ తల్లిదండ్రులు వద్దకు పోయారని తెలిపారు. కాగా బస్టాండ్‌లో ఉన్న సీసీ కెమెరా ఆధారంగా విద్యార్థి గణేష్ ఆచూకీ కనుగొని తల్లిదండ్రులకు అప్పగించినట్లు ఎస్సై తెలిపారు.

ఓని భాస్కర్‌కు కొండా మురళీ పరామర్శ

నవతెలంగాణ-కాశిబుగ్గ



19వ డివిజన్ కార్పొరేటర్ ఓని స్వర్ణలత భర్త, మాజీ కార్పొరేటర్ ఓని భాస్కర్‌ను గురువారం మాజీ ఎమ్మెల్సీ కొండా మురళి పరామర్శించారు. భాస్కర్‌కు ఇటీవల ఆపరేషన్ జరుగగా గురువారం కొండ మురళి కాశిబుగ్గలోని ఆయన నివాసానికి చేరుకొని ఆరో గ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయ కులు గోపాల నవీన్‌రాజ్, పద్మ గంగాధర్, గణిపాక సుధాకర్, చింత కష్ణ, వేముల నాగరాజు దాసరి రాజేష్, మేకమల్ల వెంకటేష్, దేవర ప్రసాద్, చింత మధు తదితరులు పాల్గొన్నారు.

ఆధ్యాత్మికతతోనే మానసిక ప్రశాంతత : ఎమ్మెల్యే జీఎస్ఆర్



నవతెలంగాణ-శాయంపేట

నేటి ఆధునికయుగంలో ప్రతి ఒక్కరూ మానసిక ఒత్తిళ్లకు గురవుతున్నారని, ఆధ్యాత్మికతతోనే మానసిక ప్రశాంతత చేకూరుతుందని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు అన్నారు. శాయంపేట గ్రామంలోని గాంధీ చౌక్ సర్కిల్‌లో శ్రీ షిరిడిసాయిబాబా సత్సంగ్ మందిర్ నిర్మాణానికి భూమి పూజ కార్యక్రమాన్ని ట్రస్ట్అధ్యక్షులు, మాజీ సర్పంచ్‌కందగట్ల రవి, ఉపాధ్యక్షులు మామిడి రమేష్, ప్రధాన కార్యదర్శి గన్ను వేణు, సంయుక్త కార్యదర్శి సామల రవీందర్, కోశాధికారి ప్రకాష్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి భూపాలపల్లి ఎమ్మెల్యే సత్యనారాయణరావు హాజరుకాగా అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. ఆలయ అభివృద్ధికి తమ వంతు సహాయ సహకారాలు అందజేస్తామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. అనంతరం మత్స్యగిరి స్వామి ఆలయాన్ని ఎమ్మెల్యే సందర్శించగా ఆలయఅర్చకులు ఆరుట్ల కృష్ణమాచారి పూర్ణకుంభంతో స్వాగతం పలికి ప్రత్యేక పూజలు నిర్వహించగా ఆలయ కమిటీ చైర్మన్ సామల బిక్షపతి స్వామి వారి శేషవస్త్రాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు దూదిపాల బుచ్చిరెడ్డి, ఎంపిటిసి బాసాని చంద్రప్రకాష్, మాజీ సర్పంచ్ బాసాని శాంతారవి, నాయకులు దుబాసి కృష్ణమూర్తి, మారపల్లి రవీందర్, మార్కండేయ తదితరులు పాల్గొన్నారు.

ఆలయ అభివృద్ధికి సహకరిస్తా : ఎమ్మెల్సీ సిరికొండ

శాయంపేట గ్రామంలో నిర్మించ తలపెట్టిన శ్రీ షిరిడి సాయిబాబా సత్సంగ్ మందిర నిర్మాణానికి తన వంతు సహాయ సహకారం అందజేస్తానని ఎమ్మెల్సీ మాజీ స్పీకర్ సిరికొండ మధుసూదనాచారి అన్నారు. గురువారం జరిగిన భూమి పూజ కార్యక్రమానికి ఎమ్మెల్సీ సిరికొండ మధుసూదనాచారి హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆయన వెంట ఎంపిటిసి బాసాని చంద్రప్రకాష్, మాజీ సర్పంచులు కందగట్ల రవి, పోతు సుమలత రమణారెడ్డి, పిఎసిఎస్ డైరెక్టర్ బగ్గి రమేష్, పరకాల ఏఎంసీ మాజీ డైరెక్టర్ నిమ్మల మహేందర్, హైకోర్టు న్యాయవాది మామిడి రూపేందర్ పాల్గొన్నారు.

వడదెబ్బకు గురికాకుండా జాగ్రత్తలు తీసుకోవాలి : డీఎంహెచ్ఓ

నవతెలంగాణ-వరంగల్

వడదెబ్బకు గురికాకుండా ప్రజలు తగు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని డీఎంహెచ్ ఓ డాక్టర్ కే వెంకటరమణ అన్నారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లా వైద్యఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో ఎండ తీవ్రతకు గురికాకుండా తీసుకోవలసిన జాగ్రత్తలపై అవగాహన కల్పిస్తున్నట్లు పేర్కొన్నారు. వరంగల్ డిఎంహెచ్ఓ కార్యాలయంలో గురువారం ఆయన మాట్లాడుతూ జిల్లాలో ఎండతీవ్రత క్రమంగా ఎక్కువ వేడిగాలులు వీయడంవలన పెరుగుతున్న దని, వడదెబ్బ తలగకుండా ప్రజలందరూ తగిన జాగ్రత్తలు తీసుకోవాలని తెలుపుతూ ఎవరైనా సరే వడదెబ్బకు గురైనప్పుడు ముఖ్యంగా శరీర ఉష్ణోగ్రత తీవ్రంగా పెరగడం, తీవ్రమైన తలనొప్పి, నాలుక ఎండిపోవడం, శరీరంలో నీటి శాతం కోల్పోవడం, మూత్రం గాఢ పసుపు రంగులో ఉండి మంట రావడం ,పాక్షికంగా లేదా పూర్తిగా అపస్మారక స్థితిలోకి వెళ్లి లక్షణాలు కనిపిస్తాయని తెలిపారు. వడదెబ్బకు గురి అయిన వ్యక్తిని వెంటనే నీడ ఉన్న ప్రదేశానికి చేర్చి, శరీరాన్ని చల్లనినీటిలో తడి పిన గుడ్డతో తుడువాలని సూచించారు. అదే విధంగా ఎండ దెబ్బ తలిగిన వారికి ఉప్పుతో కలి పిన మజ్జిగ, చల్ల, కొబ్బరినీళ్ళు, నిమ్మరసం,గ్లూకోజు,ఓఆర్ఎస్ ద్రావణాన్ని తాగించి సత్వరచర్యల కొరకు 108 అత్యవసర సేవలను సంప్రదించి ప్రథమ చికిత్స చేసిన తర్వాత దగ్గర లోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించాలని తెలిపారు. వడదెబ్బ తలగకుండా ఎండ తీవ్రంగా ఉన్నప్పుడు బయట తిరగరాదన్నారు. వడదెబ్బ కొరకు జిల్లావ్యాప్తంగా రెస్పాండ్ టీములను 14 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో, 7 పట్టణ ఆరోగ్యకేంద్రాలలో, రెండు సామాజిక ఆరోగ్య కేంద్రాలలో118 ఆరోగ్య ఉప కేంద్రాలలో, రెస్పాండ్ టీమ్లను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు.

మండలస్థాయిలో వైద్యాధికారితోపాటు తహశీల్దార్, సబ్ఇన్స్పెక్టర్ ఆఫ్‌పోలీస్ పర్యవేక్షిస్తారని రెవెన్యూ డివిజన్లో అడిషనల్ డీఎంహె చ్ఓ డాక్టర్ సుధర్‌సింగ్, డిప్యూటీ డీఎం హెచ్వోలు డాక్టర్ గోపాల్‌రావు, డాక్టర్ ప్రకాష్ పర్యవేక్షించి ప్రజలలో అవగాహన కల్పిస్తారని తెలిపారు.

పత్తిపాకలో భేటీ బచావో, బేటి పడావో

నవతెలంగాణ-శాయంపేట



మండలంలోని పత్తిపాక అంగన్వాడీ కేంద్రం లో భేటీ బచావో, బేటి పడావో కార్యక్రమంలో భాగంగా గురువారం ఐసిడిఎస్ సూ పర్వైజర్ జె.మంజుల ఆధ్వర్యంలో బాలిక జన్మోత్సవం కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామంలోని పోతుగంటి రజనీకర్ కల్పన దంపతుల కుమార్తెను, మాందాడి రాధిక కుమార్తెను ప్రత్యేకంగా అలంకరించిన ఉయ్యాలలో బారసాల కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ మంజుల, ఏఎస్ఎం హేమలత, మహిళా సాధికారిక కేంద్రం అధికారి మానస, అంగన్వాడీ టీచర్లు, ఆశ కార్యకర్తలు, గర్భిణీలు, బాలింతలు పాల్గొన్నారు.

ఎంపీ టికెట్ దళిత క్రైస్తవులకు కేటాయించాలి

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

కాంగ్రెస్‌పార్టీ వరంగల్ పార్లమెంట్ టిక్కెట్‌ను దళిత క్రైస్తవులకే కేటాయించాలని తెలంగాణ పాస్టర్స్ ఫెడరేషన్ రాష్ట్ర కార్యదర్శి మరుపట్ల అబ్రహం అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావడానికి క్రైస్తవులు క్రైస్తవ సంఘాల నాయకులు ఎంతగానో శ్రమించారని పేర్కొన్నారు. ఇప్పటి కైనా కాంగ్రెస్ ప్రభుత్వ అధిష్టానం పునరాలోచన చేసి దళిత క్రైస్తవులకు వరంగల్ ఎంపీ టిక్కెట్ కేటాయించాలన్నారు.

మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం

నవతెలంగాణ-ఆత్మకూరు



మండలంలోని అక్కంపేటలో కాంగ్రెస్ కార్యకర్త శిలువేరు సారయ్య ఇటీవలే మరణించగా మాజీ వైస్ ఎంపీపీ ముద్దం సాంబయ్య ఆర్థిక సహాయం పంపించగా కాంగ్రెస్ గ్రామఅధ్యక్షులు ముద్దం కృష్ణంరాజు సారయ్య కుటుంబాన్ని పరామర్శించి కాంగ్రెస్ పార్టీ నాయకత్వం మీ కుటుంబానికి ఎల్లవేళలా సహకారం అందిస్తుందని మనోధైర్యం నింపి ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్సీసెల్ మండల అధ్యక్షులు సిలువేరు బిక్షపతి, మాజీ సర్పంచ్ మాదాసి కుమారస్వామి, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు చిలువేరు రాజు, ఇమ్మడి పవన్, సిలువేరు రవి, టోనీ రాయరాకుల సదయ్య, మొండయ్య మల్లేశం, సిలువేరు శంకర్ పాల్గొన్నారు.

శ్రీనివాస్ నాయక్‌కు సన్మానం

నవతెలంగాణ-పర్వతగిరి

పర్వతగిరి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రెండోసారి ఏకగ్రీవంగా ఎన్నికైన జాటోతు శ్రీనివాస్ నాయక్ ను గురువారం చింతనెక్కొండ గ్రామ పార్టీ అధ్యక్షుడు ఓరుగంటి శ్రీనివాస్ గురువారం మండల కేంద్రం లోని పార్టీ కార్యాలయం లో శ్రీనివాస్ నాయక్ ను మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు అనిల్‌రావు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గురువారావు, రాం చందర్ రావు, చలపతిరావు, కనకరాజు తదితరులు పాల్గొన్నారు.

పీడితవర్గాల అభ్యున్నతే బాబు జగ్జీవన్‌రామ్ లక్ష్యం

- రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ

నవతెలంగాణ-ఎన్జీవోస్ కాలనీ



పీడిత, తాడిత వర్గాల అభ్యున్నతే లక్ష్యంగా తన జీవితాన్ని అర్పించిన గొప్ప యోధుడు బాబు జగ్జీవన్‌రామ్ (బాబూజీ) అని అటవీ, పర్యావరణ, దేవాదాయ ధర్మాదాయశాఖ మంత్రి కొండా సురేఖ అన్నారు. ఏప్రిల్ 5న బాబు జగ్జీవన్‌రామ్ 117వ జయంతి సందర్భంగా ఆయన చేసిన సామ్రాజ్యవాద వ్యతిరేక పోరాటం, కులనిర్మూలన, సామాజిక సంస్కరణ ఉద్యమాలు, స్వాతంత్ర్యానంతరం దేశ పునర్నిర్మాణంలో ఆయన పోషించిన అద్వితీయమైన పాత్రను మంత్రి స్మరించుకున్నారు. భారతఉపప్రధానిగా, కార్మిక మంత్రిగా, ఆహార, వ్యవసాయమంత్రిగా, రక్షణ మంత్రిగా ఎన్నో శాఖలను సమర్థవంతంగా నిర్వహించి భారతదేశ పురోగమనంలో ప్రభావంతమైన పా త్రను బాబూజీ పోషించారన్నారు. కులవివక్షకు వ్యతిరేకంగా ఆయన చేసిన పోరాటానికి గుర్తుగా ప్రతీయేటా ఏప్రిల్ 5న సమతా దివస్ ను జరుపు కుంటున్నామని మంత్రి తెలిపారు. భారత రాజకీయాల్లో ఆయనది చెరగని ముద్ర అని, యువనాయకత్వానికి బాబూ జగజ్జీవన్ రామ్ స్ఫూర్తిప్రదాతగా నిలుస్తారని మంత్రి సురేఖ తెలిపారు. బాబూ జగ్జీవన్ రామ్ ఆదర్శాలను, సిద్ధాంతాలను ఆవాహన చేసుకొని కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజల సంక్షేమానికి నిరంతరం శ్రమిస్తున్నదని మంత్రి సురేఖ స్పష్టం చేశారు.

పట్టభద్రుల తుది ఓటర్ల జాబితా విడుదల

నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి



ఉమ్మడి వరంగల్, ఖమ్మం, నల్గొండ జిల్లాల పట్టభద్రుల నియోజకవర్గం తుది ఓటర్ల తుది జాబితాను హన్మకొండ జిల్లా అడిషనల్ కలెక్టర్ ఎ. వెంకట్‌రెడ్డి గుర్తింపు పొందిన పార్టీల ప్రతినిధులకు అందచేశారు. గురువారం హన్మకొండ జిల్లా కలెక్టరేట్‌లో నిర్వహించిన వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అడిషనల్ కలెక్టర్ వెంకట్‌రెడ్డి మాట్లాడుతూ హన్మకొండ జిల్లాలో 43 వేల 483 మంది పట్టభద్రులు తమ ఓటును నమోదు చేసుకున్నారన్నారు. ఈ సమావేశంలో హన్మకొండ, పరకాల ఆర్డీవోలు వెంకటేశ్, డాక్టర్ కె.నారాయణ, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు ఇవి శ్రీనివాసరావు, ఎ.విద్యాసాగర్, రావు అమరేందర్‌రెడ్డి, ఎం.మణి, బి.ప్రవీణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

శిక్షణ శిబిరం నిర్వహణకు దరఖాస్తులు ఆహ్వానం

నవతెలంగాణ-వరంగల్

సమ్మర్ క్యాంప్ నిర్వహణకు ఆసక్తి కలిగిన అభ్యర్థులు దరఖాస్తు చే సుకోవచ్చునని జిల్లా యువజన క్రీడల అధికారి టివిఎల్ సత్యవాణి పే ర్కొన్నారు. వేసవి కాలంలో శిక్షణ శిబిరాలను వరంగల్‌జిల్లా వ్యాప్తంగా 10 గ్రామీణ ప్రాంతాల్లో మే 1 నుండి 31 వరకు వివిధ క్రీడా అంశాల్లో నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఆసక్తి ఉన్న పీడి, పీఈటీలు , సీనియర్ జాతీయ క్రీడాకారులు తమ పూర్తి వివరాలతో ఓ సిటి మినీఇండోర్ స్టే డియంలో పూర్తి వివరాలతో దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు.

రౌడీ షీటర్లకు కౌన్సిలింగ్

నడికుడ : పరకాల సర్కిల్ పరిధిలోని నడికుడ, పరకాల మండలాల్లోని రౌడీషీటర్లకు గురువారం సీఐ డి.రవిరాజు కౌన్సిలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ ఎన్నికల సమయం కావడంతో ఎలాంటి వాంఛనీయ సంఘటనలకు పాల్పడకుండా సత్ప్రవర్తనతో నడుచుకోవాలన్నారు. ఎన్నికల్లో నేరాలకు పాల్పడినట్లు తెలిస్తే వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ రమేష్ పాల్గొన్నారు.

విద్యుత్ సరఫరాకు అంతరాయం

నవతెలంగాణ-నడికూడ

మండలంలోని కంఠాత్మకుర్, రామకష్టాపూర్, ధర్మారం, పులిగిల్ల గ్రామాలలో 11 కెవి విద్యుత్ లైన్లకు ఆనుకొని ఉన్న చెట్లను తొలగింపు, అలాగే ఇతర మరమ్మత్తులలో భాగంగా శుక్రవారం ఉదయం 7:00 నుండి 9 గంటల వరకు విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడనుందని విద్యుత్ వినియోగదారులు సహకరించాలని విద్యుత్ ఏఈ కె.విశ్వప్రసాద్ తెలిపారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
జనగామ
శుక్రవారం | ఏప్రిల్ 05, 2024 | www.navatelangana.com

బుగులు వెంకన్న సన్నిధిలో ప్రత్యేక పూజలు

నవతెలంగాణ - స్టేషన్‌ఘనపూర్



చిల్పూర్ గుట్ట ఇలవేల్పు బుగులు వెంకటేశ్వర స్వామి సన్నిధిలో గురువారం శ్రావణ నక్షత్రం పురస్కరించుకుని స్వామివారి కళ్యాణం హెూమం, పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్య క్రమంలో ఆలయ కార్యనిర్వహణాధికారి బి లక్ష్మీ ప్రసన్న, అర్చకులు బి రవీందర్ శర్మ సౌమిత్రి రంగాచార్యులు, క్రిష్ణమాచార్యులు, ఆలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీ జిల్లా మహిళా కార్యదర్శిగా లక్ష్మి

నవతెలంగాణ - జనగామ డెస్క్



రఘునాథపల్లి మండల కేంద్రానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకులు పోరెడ్డి లక్ష్మిని మహిళా కాంగ్రెస్ జిల్లా కార్యదర్శిగా నియమిస్తూ గురువారం ఆ పార్టీ జిల్లా అధ్యక్షులు ముమ్మిడి ప్రతాపరెడ్డి నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా లక్ష్మి మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్రంలో చేపడుతున్న సంక్షేమ, అభివృద్ధి పథకాలను గడపగడపకు వివరిస్తూ పార్టీని మరింత బలోపేతం చేస్తామని అన్నారు. నియోజకవర్గంలో నూతన కమిటీలను నియమిస్తామన్నారు. తన నియామకానికి సహకరించిన స్టేషన్ఘన్పూర్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జ్ సింగపురం ఇందిర, ఎమ్మెల్యే కడియం శ్రీహరి, జిల్లా అధ్యక్షులు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి తదితరులకు ఆమె కృతజ్ఞతలు తెలిపారు.

పల్లా రాజేశ్వర్‌రెడ్డిని బర్తరఫ్ చేయాలి : కాంగ్రెస్

నవతెలంగాణ - జనగామ కలెక్టరేట్



ఫోన్ టాపింగ్‌కు పాల్పడి ప్రజాస్వామ్యాన్ని కాలరాసి అక్రమ మార్గంలో ఎన్నికల్లో గెలిచిన జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డిని భర్తరఫ్ చేయాలని కాంగ్రెస్ పార్టీ నాయకులు డిమాండ్ చేశారు. గురువారం ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు స్థానిక ఆర్టీసీ చౌరస్తా వద్ద ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భావ ప్రకటన స్వేచ్ఛను దొంగలించి రాజ్యాంగానికి విరుద్ధంగా పల్లా రాజేశ్వర్ రెడ్డి గెలిచాడని ఆరోపించారు. కేసీఆర్ కుటుంబ సభ్యుల తర్వాత పల్లా రాజేశ్వర్‌రెడ్డి ఒకడిగా చెప్పుకుంటారని, గత ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థితో పాటు ఇతర ముఖ్య నాయకుల ఫోన్ సంభాషనను దొం గిలించి దొంగదారుల్లో ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారని ఆరోపించారు. ఎన్నికల సంఘం జోక్యం చేసుకొని తగు చర్యలు చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో పీసీసీ సభ్యులు శ్రీనివాస్‌రెడ్డి, సీనియర్ నాయకులు నరసింహారావు, జనగామ పట్టణ అధ్యక్షుడు చెంచార బుచ్చిరెడ్డి, మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు బడికే ఇందిరా కృష్ణస్వామి, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు శివరాజ్ యాదవ్, జనగామ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ వంగాల కళ్యాణి, పిఏసిఎస్ డైరెక్టర్ మల్లారెడ్డి, మేడ శ్రీనివాస్, బొట్ల నరసింగరావు, కాయితాపురం మహేందర్ రెడ్డి, మాజీ ఎంపీపీ గోవర్ధన్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

సీఎంఆర్ లక్ష్యాలు పూర్తిచేయాలి : కలెక్టర్



నవతెలంగాణ - జనగామ కలెక్టరేట్

2023-24 వానాకాలం సీఎంఆర్ లక్ష్యాలను వెంటనే పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ మిల్లర్లను ఆదేశించారు. గురువారం మహాలక్ష్మి ఆగ్రో ఇండస్ట్రీస్, (బాయిల్డ్ రైస్ మిల్లు), ధాన్యమిత్ర రా రైస్ మిల్లులను అయన సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వానాకాలం 2023-24కు సంబంధించి దిగుమతి అయిన ధాన్యం వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. రైస్ మిల్లర్లకు కేటాయించిన రోజూవారీ లక్ష్యాలను వెంటనే పూర్తి చేయాలని ఆదేశించారు. అలాగే యాసంగి 2023-24కు సంబంధించిన సీఎంఆర్ ధాన్యం నిల్వ చేసేందుకు గాను గోదాముల్లో సరిపడా స్థలాన్ని ఏర్పాటు చేసుకోవాలన్నారు. ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియాకు సీఎంఆర్ బియ్యాన్ని తరలించే విధానాన్ని, గన్నీ బ్యాగుల గురించి ఆరా తీశారు. ఆయన వెంట డీసీఎస్ఓ రోజా రాణి, డీఎం సీఎస్ ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి మిత్రుల పరామర్శ

నవతెలంగాణ-బచ్చన్నపేట

బచ్చన్నపేట మండలంలోని గోపాల్‌నగర్ గ్రామానికి చెందిన గంగారబోయిన దుర్గయ్య మాతృమూర్తి మృతిచెందారు. గురువారం బాధిత కుటుంబాన్ని దుర్గయ్య మిత్రులు పరామర్శించారు. గుర్రపు బాలరాజు, సందెల బాల సిద్ధులు, కోడూరి మహాత్మాచారి, పర్వతం నర్సింలు, ఎండి యాకూబ్, గంగరబోయిన సమ్మయ్య గుర్రపు నాగేష్, తదితరులు పాల్గొన్నారు.

మాజీ మంత్రి ఎర్రబెల్లి ఆశీర్వచనాలు



నవతెలంగాణ-దేవరుప్పుల

బీఆర్ఎస్ దేవరుప్పుల మండలం ధర్మపురం గ్రామ సీనియర్ నాయకుడు, పీఏసీఎస్ డైరెక్టర్ ఇరుకుల సతీష్-సునిత గుప్త దంపతుల కూతురు వాసవి-సాయిచంద్ గుప్త వివాహం పాలకుర్తి మాంగళ్య గార్డెన్స్‌లో గురువారం జరిగింది. మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు హాజరై వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకుడు పల్లా సుందర్ రాంరెడ్డి, మండల మాజీ అధ్యక్షుడు బస్వ మల్లేశం ,ప్రధాన కార్యదర్శి చింత రవి, అధికార ప్రతినిధి సుడిగేల హనుమంతు అధే విధంగా కాంగ్రెస్ సినియర్ నాయకుడు, పీఏసీఎస్ డైరెక్టర్ పెద్ది కృష్ణ మూర్తి, యూత్ నాయకులు రమేష్; శ్రీను, ఉమేష్, నికిల్ పాల్గొన్నారు.

కాంగ్రెస్ నాయకుల ఆశీర్వచనాలు

నవతెలంగాణ-కొడకండ్ల



కొడకండ్ల మండల కేంద్రానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ కార్యకర్త నాయిని కనకయ్య కవిత కుమారుడు గణేష్ వివాహ వేడుక గురువారం జరిగింది. కాంగ్రెస్ నాయకులు పాల్గొని వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సురేష్‌నాయక్, పట్టణ అధ్యక్షుడు రవీందర్, సోషల్ మీడియా కోఆర్డినేటర్ వెంకన్న కాంగ్రె స్ నాయకులు శ్రీకాంత్, కుమారస్వామి, వంశీ, తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ మండల కమిటీ ఎన్నిక

నవతెలంగాణ-లింగాలఘనపురం

మండలం లోని నెల్లుట్ల శివారు వడ్డెరకాలనీలోని బీజేపీ జిల్లా కార్యాలయంలో గురువారం జిల్లా అధ్యక్షుడు దశమంత్ రెడ్డి బీజేపీ మండల నూతన కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా ప్రజ్ఞాపురం ఆంజనేయులు, ఉపాధ్యక్షులుగా చెట్టు పల్లి రవీందర్ రెడ్డి, కేమిడి నాగరాజు, నల్ల బాబు, దయా నగేష్, తాటిపాముల మల్లేష్, నరేష్, ప్రధాన కార్యదర్శిగా ఎదునూరి నాగరాజు, కె సంపత్, పి వెంకటేష్, కార్యదర్శిగా కె గణేష్, వై వసంత్, ఈ మహేందర్‌ను ఎన్నుకున్నారు. బీజేవైయం మండల అధ్యక్షుడు కె సందిప్ , టీసీ మోర్చా మండల అధ్యక్షుడు ఆనంద, ఎస్సీ మోర్చ మండల అధ్యక్షుడు మేడ శ్రీనివాస్, కిసాన్ మోర్చ మండల అధ్యక్షుడు రాగం బాలరాజును నియమించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా నాయకులు రమేష్ వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అధిక లోడ్‌తో ఇసుక తరలింపు-లారీ స్వాధీనం



నవతెలంగాణ-వాజేడు

ప్రభుత్వ నిబంధనలకు(డిడి) వ్యతిరేకంగా అధిక లోడు నాలుగు నుండి ఐదు టన్నుల ఇసుక తరలిస్తున్న లారిని పేరూరు ఎస్సై రమేష్ అదుపులోకి తీసుకోని పోలీస్ స్టేషన్ కి తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై రమేష్ ప్రకటనలో తెలిపారు. పేరూరు పోలీస్ స్టేషన్ పరిధిలోని ఇసుక ర్యాంపుల నుంచి ప్రభుత్వ నిర్దేశించిన ఇసుక కంటే ఎవరైనా అధికంగా తరలిస్తే వారిపై చట్టరీత్యా కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు.

కాంగ్రెస్ పార్టీ లోకి భారీగా చేరికలు

నవతెలంగాణ-స్టేషన్‌ఘనపూర్







ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమక్షంలో స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి ఆధ్వర్యంలో నియోజక వర్గ పరిధిలో ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో గురువారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. నియోజకవర్గంలో నలుగురు జడ్పీటీసీలు లింగాలఘనపూర్ జడ్పీటీసీ గుడి వంశీధర్ రెడ్డి, రఘునాథపల్లి జడ్పీటీసీ బొల్లం అజయ్ (మణి కంఠ), జాఫర్‌ఘడ్ జడ్పీటీసీ బేబీ శ్రీనివాస్, ధర్మసాగర్ జడ్పీటీసీ పిట్టల శ్రీలత సత్యనారాయణ, అంతేగాకుండా వేలేరు ఎంపీపీ సమ్మి రెడ్డి, చిల్పూరు ఎంపీపీ సరితా బాలరాజు, స్టేషన్ ఘనపూర్ ఎంపీపీ రేఖా గట్టయ్య , జాఫర్ ఘడ్ ఎంపీపీ సుదర్శన్ తో పాటుగా పీఏసీఎస్ చైర్మన్లు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్లు, వైస్ ఎంపీపీలు, ఎంపీటీసీలు, తాజా మాజీ సర్పంచులు బీఆర్ఎస్‌కు గుడ్‌బై చెప్పి కాంగ్రెస్ పార్టీ కండువా కప్పుకున్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకత్వంలో తనపై విశ్వాసంతో కాంగ్రెస్ పార్టీలో చేరిన వారందరికీ కడియం కృతజ్ఞతలు తెలిపారు. లోక్ సభ ఎన్నికల నేపథ్యంలో తన కుమార్తె కడియం కావ్య గెలుపుకు పాటుపడాలని కోరారు. ప్రజలకు అందుబాటులో ఉండి, సమన్వయంతో పనిచేయాలని పిలుపునిచ్చారు.

జనగామ కలెక్టరేట్ : జనగామ నియోజకవర్గంలోని వివిధ పార్టీలకు చెందిన నాయకులు, పలువురు మాజీ ప్రజాప్రతినిధులు గురువారం డిసిసి కార్యాలయంలో పార్టీ జిల్లా అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాప్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. పార్టీలోకి వచ్చిన వారందరికీ కండువాలు కప్పి ప్రతాపరెడ్డి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా పార్టీలో చేరిన వారు మాట్లాడుతూ రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి తమ వంతు కృషి చేస్తామన్నారు. బీఆర్ఎస్‌కు చెందిన కౌన్సిలర్ బొట్ల శ్రీనివాస్, తరిగొప్పుల మండలం అక్కరాజు పల్లె మాజీ సర్పంచ్ జొన్నగోని కిష్టయ్యగౌడ్, పెంబర్తి మాజీ సర్పంచ్ ఆంజనేయులుగౌడ్, మిషనరీ సంస్థల అధినేత బక్క ప్రవీణ్ కుమార్ తదితరులు, కాంగ్రెస్ పార్టీలో చేరారు.

కాంగ్రెస్‌లో చేరిన జడ్పీటీసీ గుడి

లింగాలఘనపురం : మండలం నుండి సుమారు 50మంది బీఆర్ఎస్ శ్రేణులు గురువారం జడ్పీటీసీ గుడి వంశీధర రెడ్డి అనుచరులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమక్షంలో స్థానిక ఎమ్మెల్యే కడియం శ్రీహరి ఆధ్వర్యంలో కాంగ్రెస్‌లో చేరారు. జెడ్పీటీసీ గుడి వంశీధర్ రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ బుషిగంపల ఉపేందర్ , మాజీ జెడ్పీటీసీలు పోకల శంకరయ్య, గంగసాని రంజిత్ రెడ్డి, పాక్స్ వైస్ చైర్మన్ చౌదరిపల్లి విజయ్ భాస్కర్, పాక్స్ డైరెక్టర్ లు గుర్రం బాలరాజు, వేముల కృష్ణారెడ్డి, మాజీ సర్పంచ్‌లు దుసరి గణపతి, చిట్ల స్వరూప రాణి, కడారి కృష్ణా, కాటం విజయ కుమార్ , శేకర్ రెడ్డి, పెండ్లి దేవేంద్ర మోహన్ రెడ్డి, తుంగ స్రవంతి నాగరాజు, భవాని రాంబాబు, నాయిని వాని సురేందర్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ లు గుర్రం యాదగిరి, గాడిపెల్లి శ్రీనివాస్, మీసాల కృష్ణ, గవ్వల మల్లేష్, మోటె వీరాస్వామి, నాయకులు దుసరి సోమ నర్సయ్య, గోరిగే మల్లయ్య, కొత్త కొండ గోవర్ధన్, కుకట్ల మల్లయ్య, బుషిగంపాల ఆంజనేయులు, గోపాల దాసు ఉపేందర్, బోయిని జంపన్న తదితరులు కాంగ్రెస్‌లో చేరారు.

కాంగ్రెస్‌లో చేరిన నెల్లుట్ల మాజీ సర్పంచ్ దంపతులు

మండలం లోని నెల్లుట్ల గ్రామ పంచాయతీ మాజీ సర్పంచి దంపతులు చిట్ల స్వరూపరాణి భూపాల్ రెడ్డి గురువారం హైదరాబాద్ సిఎం రేవంత్ రెడ్డి నివాసంలో సీఎం సమక్షంలో ఎమ్మెల్యే కడియం శ్రీహరి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ కండువా కప్పుకున్నారు.



కాంగ్రెస్ చేరిన సిరిపురం ఎంపీటీసీ

నవతెలంగాణ-లింగాలఘనపురం

మండలం లోని సిరిపురం, మాణిక్యపురం, మంథోనిగూడెం గ్రామాల బీఆర్ఎస్ మండల ప్రాదేశిక సభ్యులు బర్ల మాధవి కుమార్ గురువారం హైదరాబాద్‌లో సీఎం రేవంత్ రెడ్డి సమక్షంలో ఎమ్మెల్యే కడియం శ్రీహరి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. వీరి తోపాటు వార్డ్ మెంబర్లు బసవ గాని శీను, సీహెచ్ మల్లేష్, విజయ డైరీ చైర్మన్ కొత్త స్వామి, హ్యాండ్ వినోద్, మాజీ ఎంపీటీసీ మీసాల కృష్ణ, పీఏసీఎస్ డైరెక్టర్ వేముల కృష్ణారెడ్డి చేరారు.

కాంగ్రెస్‌లో చేరిన పెరిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు

బచ్చన్నపేట : ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి సమక్షంలో తెలంగాణ రాష్ట్ర పెరిక కుల సంఘం ఉపాధ్యక్షులు ముత్తినేని ఉపేందర్ గురువారం స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి ఆధ్వర్యంలో కాంగ్రెస్ కండువా కప్పుకుని కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోయే రోజుల్లో రాష్ట్రంలో దేశంలో కాంగ్రెస్ పార్టీ అధికారం చేపట్టడం ఖాయమని అన్నారు.

ఆదాయ, వ్యయ వివరాలు కౌన్సిల్‌లో పెట్టాలి

మున్సిపల్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్(కాంగ్రెస్) గాదెపాక



నవతెలంగాణ - జనగామ కలెక్టరేట్

గత మున్సిపల్ బడ్జెట్ సమావేశాల్లో సభ్యులు ఇచ్చిన సలహాలు, సూచనలను ఎంతవరకు అమలు చేశారో, కౌన్సిల్‌కి వచ్చిన ఆదాయ, వ్యాయాల వివరాలను సమావేశాల్లో సభ్యులకు వివరించాలని కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ గాదెపాక రామచంద్రం గురువారం మున్సిపల్ చైర్మన్, కమిషనర్లను కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ మేరకు వారు ఇరువురికి ఉత్తరాలు రాశారు. పట్టణంలోని దుకాణాలపై ట్రేడ్ లైసెన్స్ ఫీజు రెండు సంవత్సరాలకు సంబంధించింది వసూలు చేయాలని, ఇలా చేయడం ద్వారా దాదాపు 25 లక్షల ఆదాయం పేరుగుతుందని, కొత్తగా నిర్మిస్తున్న 500 గృహాలను అసెస్మెంట్ చేయడం ద్వారా ఆదాయం పెరుగుతుందని, స్వర్ణ కళామందిర్ వద్ద ఉన్న కూరగాయల మార్కెట్ లో వ్యాపారుల వద్ద నెల కిరాయి వసూలు చేయాలని, ఖాళీగా ఉన్న మున్సిపల్ షాపులను వేలం వేయాలని తదితర సలహాలను సూచనలు సభ్యులు చేశారని వివరించారు. ఆయా సలహాలు సూచనలపై తీసుకున్న చర్యలు, థద్వారా పెరిగిన ఆదాయ వేయాల వివరాలు అధికారులు సభ్యులకు వివరించాలని డిమాండ్ చేశారు.

నీటి ఎద్దడిని నివారించాలి : సీపీఐ(ఎం)



నవతెలంగాణ-బచ్చన్నపేట

బచ్చన్నపేట మండలవ్యాప్తంగా 26 గ్రామాలలో తాగునీరు అందక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, నీటి ఎద్దడిని నివారించాలని సీపీఐ (ఎం) మండల కమిటీ సభ్యులు రామగల అశోక్ డిమాండ్ చేశారు. గురువారం చిన్నరాంచర్ల గ్రామంలో మండలశాఖ కార్యదర్శి సుధాకర్ అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో అశోక్ మాట్లాడారు. ఇప్పటికే 2మీటర్ల నుండి 3 మీటర్ల లోతు భూగర్భ జలాలు అడగంటి పోయి ప్రజలకు తాగునీరు అందట్లేదని అన్నారు. ఇదే అదునుగా ప్రైవేటు వాటర్ ప్లాంట్ల యజమానులు అధిక ధరలకు వాటర్ విక్రయిస్తూ సొమ్ము చేసుకుంటున్నారన్నారు. మిషన్ భగీరథ నీరు వారానికోరోజు కూడా సరఫరా కావట్లేదన్నారు. వాగుల్లో అక్రమంగా ఇసుక రవాణా చేయడం వల్ల భూగర్భ జలాలు అడగంటి పోతున్నాయని, అధికారులు చోద్యం చూస్తున్నారని అన్నారు. నీటి ఎద్దడిని నివారించాలన్నారు. సమావేశంలో మనోహర్, బాలనర్సయ్య, కనకయ్య, భిక్షపతి, రవి, తదితరులు పాల్గొన్నారు.

కడియంను కలిసిన కొలిపాక సతీష్



నవతెలంగాణ - స్టేషన్‌ఘనపూర్

కాంగ్రెస్ నేత, ఎమ్మెల్యే కడియం శ్రీహరిని, కాంగ్రెస్ పార్టీ వరంగల్ ఎంపి అభ్యర్థి కడియం కావ్యను గురువారం ఉమ్మడి జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి కొలిపాక సతీష్ మర్యాద పూర్వకంగా కలిసి, పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మామిండ్ల శ్రీనివాస్, శ్రీకాంత్, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీ బచ్చన్నపేట మండల మహిళా అధ్యక్షురాలిగా అమ్రాజ్ భాగ్యలక్ష్మి

నవతెలంగాణ-బచ్చన్నపేట

కాంగ్రెస్ పార్టీ బచ్చన్నపేట మండల మహిళా అధ్యక్షురాలుగా అమ్రాజ్ భాగ్యలక్ష్మిని నియమిస్తున్నట్లు జనగామ జిల్లా మహిళా అధ్యక్షురాలు బడికే ఇందిరా, జిల్లా డీసీసీ అధ్యక్షులు కొమ్మూరి ప్రతాపరెడ్డి నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తనపై నమ్మకంతో మహిళా అధ్యక్షురాలు బడికే ఇందిరా, జిల్లా డిసిసి అధ్యక్షులు కొమ్మూరి ప్రతాపరెడ్డి, బచ్చన్నపేట మండల ఇన్‌చార్జి నూకల బాల్రెడ్డికి, ప్రధాన కార్యదర్శి అల్వాల ఎల్లయ్యకుధన్యవాదాలు తెలిపారు. 20 సంవత్సరాలుగా పార్టీ కోసం కష్టపడినందుకు గుర్తించి పదవి ఇచ్చినందుకు కృతజ్ఞతలు తెలిపారు. గ్రామ గ్రామాన పార్టీ బలోపేతానికి తన వంతు కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో ఈదులకంటి వెంకటరెడ్డి, గాలి కష్ణ, బందారం క్రాంతి, తదితరులు పాల్గొన్నారు.

'మద్దతు ధరకు ధాన్యం విక్రయించుకోవాలి'

నవతెలంగాణ-లింగాలఘనపురం



మద్దతు ధరకు ధాన్యం విక్రయించుకోవాలని జనగామ ఆర్డీవో కొమురయ్య అన్నారు. గురువారం మండలంలో సెర్ప్ ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. నవాబుపేట గ్రామంలో ఆర్డిఓ కొమురయ్య, తహసీల్దార్ వినయలత, కొత్తపల్లి గ్రామంలో ఎంపీడీవో జలంధర్ రెడ్డి, సిరిపురం గ్రామంలో డీఆర్డిఏ ఏడి ఆర్‌డిఓ శ్రీనివాస్, డిపిఎం అనిల్, వనపర్తి, పటేల్ గూడెం నేలపోగుల, నెల్లుట్ల గ్రామాలలో మండల స్పెషల్ ఆఫీసర్ లతా, చీటూరు గ్రామంలో వినయలత ప్రారంభించారు. ఏ గ్రేడ్ ధాన్యంకు రూ.2203, సి గ్రేడ్ ధాన్యంకు 2183 రూపాయల మద్దతు పొందవచ్చు అన్నారు. ఏపీఎం శంకరయ్య ఆర్ఐ కిషోర్, సీసీలు శ్రీకాంత్ రెడ్డి, వెంకటేశ్వర్లు, మల్లేశం, ఏఈఓ శ్రీనివాస్, వీఓఏలు బాబు, రేఖ, ఊర్మిళ, భవాని, స్వరూప, ప్రణీత, భాగ్యలక్ష్మి కొనుగోలు కమిటీ సభ్యులు, రైతులు, హమాలీలు, తదితరులు పాల్గొన్నారు.

ప్రాథమిక వ్యవసాయ సహకర సంఘం ఆధ్వర్యంలో గురువారం మండలం లోని గుమ్మడవెల్లి, కళ్లెం, లింగాలఘనపురం గ్రామాల్లో మానిటరింగ్ అధికారి శ్రీనివాస్ రెడ్డి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. పీఏసీఎస్ కార్యదర్శులు శ్రీనివాస్, మల్లేశం రైతులు పాల్గొన్నారు.

కొనుగోలు కేంద్రాల్లోనే మద్దతుధర

స్టేషన్‌ఘనపూర్ : సర్కారు కొనుగోలు కేంద్రాల్లోనే వరి ధాన్యంకు మద్దతుధర లభిస్తుందని చిల్పూర్ ఎంపీడీఓ బి శంకర్ అన్నారు. గురువారం మండల పరిధిలోని లింగంపల్లిలో శాంతి, ఝాన్సీ రాణి, చిన్నపెండ్యాల గ్రామంలో సిరి, ధనలక్ష్మి, లక్ష్మి నక్షత్ర గ్రామైఖ్య మహిళా సంఘాలతో ఆయా గ్రామాల్లో ఏపీఎం రమేష్ ఆధ్వర్యంలో ఐకేపీ వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల్ని ప్రారంభించి వారు మాట్లాడారు. రైతులు నాణ్యమైన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకొస్తే ఏ గ్రేడ్ ధాన్యానికి రూ.2,203, సాధారణ రకం ధాన్యానికి రూ. 2183 ధర పలుకుతుందన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని, రైతులు కొనుగోలు కేంద్రాలకు ధాన్యం తెచ్చి మద్దతు ధర పొందాలని సూచించారు. ఎంపీఓ మధుసూదన్, డీపీఎం రాజేంద్ర ప్రసాద్, ఏపీఎం రమేష్, వీఓఏలు, వీఓ, ఓబీలు పాల్గొన్నారు.





'సద్వినం చేసుకోవాలి'

కొడకండ్ల : ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినిచేసుకోవాలని తాసిల్దార్ అంజయ్య, ఎంపీడీవో శేషాద్రి సూరి అన్నారు. గురువారం మండలంలోని శ్రీ వెంకటేశ్వర మండల సమైఖ్య ఆధ్వర్యంలో నర్సింగాపురం కడగుట్ట తండా రామేశ్వరం రామన్నగూడెం గ్రామాల్లో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను వారు ప్రారంభించారు. ధాన్యాన్ని దళారీలకు అమ్మి మోస పోవద్దని, ధాన్యం కొను గోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు తాగునీటి సౌకర్యం ఏర్పాటు చేయాలని అధికారులకు సూ చించారు. ఏపీఎం సత్యనారాయణ, సిసి సోమ య్య, మండల సమాఖ్య సభ్యురాలు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
మహబూబాబాద్
శుక్రవారం | ఏప్రిల్ 5, 2024 | www.navatelangana.com

రాజ్యాంగాన్ని మార్చాలని చూస్తే.. మిమ్ములనే మార్చేస్తాం : పిల్లి సుధాకర్



నవతెలంగాణ-తొర్రూరు

భారత రాజ్యాంగాన్ని ఎవరు మార్చాలని చూసినా వాళ్ళనే మార్చేస్తామని జాతీయ మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షుడు పిల్లి సుధాకర్ అన్నారు. గురువారం తొర్రూర్ మండల కేంద్రంకు చేరుకున్న రాజ్యాంగ రక్షణ యాత్ర కు ఘన స్వాగతం లభించింది. బిఆర్. అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేశారు. అనంతరం భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా జాతీయ కార్యదర్శి యశోద భాస్కర్, జాతీయ ఉపాధ్యక్షులు మన్నె బాబు రావు తో కలిసి రాష్ట్ర అధ్యక్షులు పిల్లి సుధాకర్ మాట్లాడుతూ భారత రాజ్యాంగ రక్షణ కోసం తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా మాల మహానాడు జాతీయ అధ్యక్షులు అద్దంకి దయాకర్ నేతృత్వంలో ఈ యాత్ర నిర్వహిస్తున్నామని అన్నారు . దేశంలో 400 ఎంపి స్థానాలు గెలిపిస్తే రాజ్యాంగాన్ని మారుస్తామన్న పాలకులకు బుద్ధి చెప్పి మన రాజ్యాంగాన్ని రక్షించుకోవాలని దీనికి బహుజన, దళిత, గిరిజనులందరూ సహకరించాలని దేశంలో జరుగుతున్న ఫాసిస్టు విధానాన్ని వ్యతిరేకించాలని, రాజ్యాంగాన్ని మారుస్తామన్న నాయకులకు బుద్ధి చెప్తామని ఆయన హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో జాతీయ మాలమహానాడు రాష్ట్ర నాయకులు చిట్టిమల్ల సమ్మయ్య, జిల్లా అధ్యక్షులు గుర్రాల లింగయ్య, జిల్లా అధికార ప్రతినిధి చిట్టిమల్ల మహేష్, డివిజన్ అధ్యక్షులు గొడిశాల నవీన్, మండలఅధ్యక్షులు అనపర్తి నాగేష్, పట్టణ అధ్యక్షులు గార అనిల్, ముఖ్య నాయకులు కొప్పుల శ్రీనివాస్, ఎనమాల అంజయ్య, గార మల్లేష్, గంపల ప్రవీణ్, ఎనమాల రాకేష్, ధర్మయ్య, రాయపల్లి రవి, నెల్లికుదురు మండల అధ్యక్షులు కారం ప్రశాంత్, నెల్లికుదురు అద్దంకి యువసేన మండల అధ్యక్షులు సంజీవ తదితరులు పాల్గొన్నారు.

తాగునీటి కొరత లేకుండా చూడాలి

- జిల్లా సహకార అధికారి వెంకటేశ్వర్లు



నవతెలంగాణ-పెద్దవంగర

మండలంలోని అన్ని గ్రామాల్లో వేసవికాలం దృష్టిలో ఉంచుకొని తాగునీటి కొరత లేకుండా పటిష్ట చర్యలు చేపడుతున్నట్టు జిల్లా సహకార అధికారి, మండల ప్రత్యేకాధికారి వెంకటేశ్వర్లు అన్నారు. గురువారం ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో వేణుమాధవ్ అధ్యక్షతన తాగునీటిపై నిర్వహించిన సమీక్ష సమావేశానికి ఆయన హాజరై మాట్లాడారు. మండలంలో తాగునీటి సమస్య తలెత్తకుండా ప్రతి ఇంటికి సరిపడా తాగునీటిని అందించేందుకు అన్ని ముందస్తు చర్యలు తీసుకోవాలన్నారు. మండల స్థాయిలో ప్రత్యేక అధికారులు, గ్రామస్థాయి ప్రత్యేక అధికారులు, పంచాయతీ సెక్రటరీలకు పర్యవేక్షణ చేయాల్సిందిగా ఆదేశించారు. ప్రత్యామ్నాయంగా అన్ని చేతిపంపులు మరమ్మతు చేయించడమే కాకుండా అవసరమైతే వ్యవసాయ బోర్లను లీజుకు తీసుకొని తాగునీరు ఇచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఎంపీఓ సత్యనారాయణ, మిషన్ భగీరథ ఏఈఈ యాకూబ్‌పాషా, ప్రత్యేకాధికారులు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

7 నుండి కొండలమ్మ జాతర ఉత్సవాలు

నవతెలంగాణ-గార్ల

ఈ నెల 7 నుండి నాలుగు రోజులపాటు మండలంలోని పినిరెడ్డిగూడెం గ్రామ సమీపంలోని కొండలమ్మ దేవాలయంలో కొండలమ్మ తల్లి జాతర ఉత్సవాలు జరగనున్న నట్లు జాతర ఆలయ కమిటీ చైర్మన్ పెంట్యాల శ్రీనివాసరావు గురువారం తెలిపారు.ఈ నెల 7వ తేదీన ఎడ్లబండ్ల ప్రభల ఊరేగింపు,8న పూర్ణ కుంభం తో దేవతారాధన,9న నైవేద్యాల సమర్పణ,మహ జాతర,10 న భజన, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించనున్న నట్లు ఆలయ కమిటి సభ్యులు తెలిపారు.

దళారులను నమ్మి మోసపోవద్దు : ఏపీఎం



నవతెలంగాణ-పెద్దవంగర

దళారులను నమ్మి రైతులు మోసపోవద్దని ఏపీఎం రమణాచారి అన్నారు. పోచంపల్లి గ్రామంలో ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఏపీఎం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏపీఎం మాట్లాడుతూ ధాన్యం కొనుగోలుకు సంబంధించి ప్రభుత్వం క్వింటా ధాన్యానికి రూ.2203 గిట్టుబాటు ధర నిర్ణయించిందని, ఈ మేరకు ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యం విక్రయించాలన్నారు. ధాన్యం కొనుగోలు జరిగిన వెంటనే సదరు రైతుకు ధాన్యం కొనుగోలుకు సంబంధించిన రశీదు అగ్రికల్చర్ అసిస్టెంట్ నుంచి పొందవచ్చన్నారు. ధాన్యం కొనుగోలు విషయంలో ఎటువంటి అవకవతవలకు అవకాశం లేకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు సూచించారు. కార్యక్రమంలో ప్రవళిక, సీసీలు ఎస్. సుజాత, బీ.సుధాకర్, ఆపరేటర్ అనిల్, కమిటీ సభ్యులు భద్రమ్మ శోభ, ట్యాబ్ ఆపరేటర్ సోమన్న పాల్గొన్నారు.

గుండె పోటుతో రామసహాయం రంగారెడ్డి మృతి



నవతెలంగాణ-మరిపెడ

ప్రముఖ వ్యాపార వేత్త, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, తెలంగాణ ఉద్యమకారులు రామసహాయం రంగారెడ్డి గురువారం ఉదయం గుండెపోటుతో ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందారు. ఆయన మరణ వార్త విన్న రాష్ట్రంలోని ఉద్యమ కారులు, నేతలు, మానుకోట ఎంపీ మాలోత్ కవిత, డోర్నకల్ నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే రెడ్యానాయక్, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మెన్ గుడిపుడి నవీన్ రావులు హుటా హుటిన హైదరాబాద్ చేరుకుని ఆయన పార్థివ దేహానికి నివాళులర్పించారు. రాష్ట్రంలో అందరికి సుపరిచితులైన రంగారెడ్డి మృతదేహాన్ని రాజకీయ, సినీ, పారిశ్రామికవేత్తలు సందర్శించి నివాళులర్పించారు. ఆయన తెలంగాణ ఉద్యమ సమయంలో చేసిన ఎనలేని కృషిని గుర్తు చేసుకుని కన్నీటి పర్యంతమయ్యారు.

చిన్నారిని ఆశీర్వంచిన మాజీ మంత్రి ఎర్రబెల్లి



నవతెలంగాణ-పెద్దవంగర

పెద్దవంగర మాజీ ఉప సర్పంచ్ శ్రీరాం రాము- స్రవంతి దంపతుల కుమార్తె శ్రీనిత్య శారీ ఫంక్షన్ కు మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు హాజరై ఆశీర్వచనాలు అందించారు. ఆయన వెంట బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు ఈదు రు ఐలయ్య, పాలకుర్తి దేవస్థానం మాజీ చైర్మన్ వెనుకదాసుల రామచంద్రయ్య శర్మ, శ్రీరామ్ సుధీర్, శ్రీరాంసంజయ్ కుమార్, కేతిరెడ్డి సోమనర్సింహా రెడ్డి, బోనగిరి లింగమూర్తి, అనపురం రవి గౌడ్, చిలుక బిక్షపతి, వెంకన్న అనుదీప్ తదితరులు ఉన్నారు.

మస్టర్ నిర్వహణపై ఉపాధి కూలీలకు అవగాహన

నవతెలంగాణ-దంతాలపల్లి

మండలం దాట్ల గ్రామం నందు మస్టర్ నందు ఉపాధి కూలీల హాజరు పరిశీలించుట జరిగినది ఉపాధి హామీ కూలీలకు ఆవరేజ్ వేజ్ రేటు మరియు కనీస వసతుల గురించి అవగాహన కల్పించాడు ఏపీవో త్రికోవెల రామకష్ణ ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేసవి కాలం లో ఎండలు విపరీతంగా ఉండడం వలన ఉపాధి కూలీలకు కనీస వసతులు కల్పించారు,ఎండతీవ్రత రాకముందే పనులు ముగించుకొని ఇంటికి చేరుకోవాలని వారు ప్రజలకు సూచించారు,పెరిగిన కూలీలా రేటు ప్రకారం గా కూలి పొందాలంటే సకాలం లో చెయ్యాల్సిన కొలతల ప్రకారంగా పనిచేస్తే సగటున పెరిగిన రోజువారీ కూలి300 రూపాయలు పొందవచ్చని ప్రజలకు అవగాహన కల్పించారు ఈ కార్యక్రమములో ఫీల్డ్ అస్టెంట్ మల్లయ్య,ఉపాధి హామీ కూలీలు పాల్గొన్నారు.

మైనర్ బాలికను వేధించిన వ్యక్తి రిమాండ్

నవతెలంగాణ-శాయంపేట

ప్రేమ పేరుతో మైనర్ బాలికను వేధించిన ఘటనలో బాధితుల ఫిర్యాదు మేరకు పసుల శివరాజు పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేసి రిమాండ్కు పంపినట్లు ఎస్సై సిహెచ్ ప్రమోద్ కుమార్ తెలిపారు. ఎస్సై కథనం ప్రకారం మండలంలోని కొప్పుల గ్రామానికి చెందిన మైనర్ బాలికను అదే గ్రామానికి చెందిన పసుల. శివరాజ్ గత నెల రోజుల నుండి ప్రేమ పేరుతో వేధిస్తున్నాడు. ఈ క్రమంలో ఈనెల 2 న రాత్రి 8:30 గంటలకు బాధితురాలు కిరాణం దుకాణానికి వెళ్లి వస్తుండగా, అదే అదునుగా చూసి మైనర్ బాలికను వేధించగా ఈ విషయం బాధితురాలు తన తల్లిదండ్రులకు తెలియపరచినట్లు తెలిపారు. బాధితుల ఫిర్యాదు మేరకు పసుల శివరాజు ఏ సుదర్శన్ పై కేసు నమోదు చేసి అరెస్టు చేసి రిమాండ్ కు పంపినట్లు ఎస్సై ప్రమోద్ కుమార్ తెలిపారు.

విద్యార్థులకు యూనిఫామ్స్ సిద్ధం చేయాలి : కలెక్టర్



నవతెలంగాణ-మహబూబాబాద్

వచ్చే విద్యా సంవత్సరంలోపు విద్యార్థిని విద్యార్థులకు యూనిఫామ్ సిద్ధం చేయాలి అని జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్‌సింగ్ అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టరేట్ మినీ సమావేశం మందిరంలో అదనపు కలెక్టర్లు లెనిన్ వత్సల్ టోప్పో, డేవిడ్, తదితర శాఖల అధికారులతో కలిసి జిల్లాలో ఉన్న ప్రభుత్వ పాఠశాల పిల్లలకు యూనిఫామ్ స్టిచ్చింగ్ పై జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల మేరకు మహబూబాబాద్‌జిల్లాలోని కేజీబివి, టిఎస్ఎంఎస్, ప్రభుత్వ పాఠశాలలో (లోకల్ బాడీస్) టీడబ్ల్యూ పిఎస్, ప్రైవేట్ ఎయిడెడ్ స్కూల్స్, టిఆర్ఐఈఎస్, మోడల్ స్కూల్స్ తదితర (872) విద్యాసంస్థలలో చదువుకుంటున్న విద్యార్థిని విద్యార్థులకు యూనిఫామ్, డ్రెస్సెస్ (స్టిచ్చింగ్) చేపించేందుకు ప్రణాళికలు వెంటనే సిద్ధం చేయాలని, ప్రస్తుతం డిమాండ్ అంచనా మేరకు (మెజర్మెంట్స్) కొలతలు, తీసుకొని మ్యాచింగ్ ప్రకారం వచ్చే విద్యా సంవత్సరంలోపు అందించేందుకు పక్కా ప్రణాళికతో సంబంధిత శాఖలు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఇందుకోసం (1563) మంది డిఆర్డిఏ, స్వయం సహాయక బృందాల సభ్యులు ముందుకు వచ్చారని, వారి ద్వారా ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న 47 వేల 453 మంది విద్యార్థిని,విద్యార్థులకు రెండు జతల చొప్పున (94,906) జతల యూనిఫామ్, డ్రెస్సెస్ (స్టిచ్చింగ్) చేపించడం జరుగుతుందన్నారు.

ప్రభుత్వ పాఠశాలలు, రెసిడెన్షియల్స్ స్కూల్స్ ఉన్న సంబంధిత గ్రామాలు, పట్టణాలలోని స్వయం సహాయక సంఘాల నుండి ప్రభుత్వ సూచనల మేరకు యూనిఫామ్స్ కుట్టించడం జరుగుతుందన్నారు. సమావేశంలో జిల్లా విద్యా శాఖ అధికారి రామారావు, బీసీ, ఎస్సీ, ఎస్టీ, ట్రైబల్ వెల్ఫర్, మైనార్టీ, సంక్షేమ శాఖల అధికారులు నరసింహస్వామి, బాలరాజు, ఎర్రయ్య, శ్రీనివాస్, అడిషనల్ డిఆర్డిఓ జయశ్రీ, మెప్మా పిడి విజయ, డిఆర్డిఏ పిడి నళిని, చంద్రశేఖర్ తదితరులు ఉన్నారు.

ఓటింగ్ శాతం పెంచేందుకు ప్రత్యేక స్వీప్ కార్యక్రమాలు



నవతెలంగాణ-మహబూబాబాద్

పార్లమెంటు ఎన్నికలలో ఓటింగ్ శాతం పెంచుటకు ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించాలని 85 సంవత్సరాలు పైబడిన వారు 40శాతం ఉన్న దివ్యాంగులు హోం ఓటింగ్ దరఖాస్తు చేసుకోవాలని జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ అన్నారు. గురువారం కలెక్టరేట్ మినీ సమావేశ మందిరంలో స్వీప్ యాక్టివిటీస్ కమిటీ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ మాట్లాడుతూ జిల్లాలో ఓటింగ్ శాతం పెంచుటకు భారత ఎన్నికల సంఘం సూచనల మేరకు స్వీప్‌యాక్టివిటీస్ కమిటీ ద్వారా జిల్లాలోని ఇంటర్మీడియట్, డిగ్రీ, ఇంజనీరింగ్, ఫార్మసీ తదితర విద్యాసంస్థలలో ప్రత్యేక ఓటర్ అవేర్నెస్ కార్యక్రమాలు ,సభలు, సమావేశాలు, ర్యాలీలు నిర్వహించాలన్నారు. ఓటింగ్ శాతం తక్కువగా ఉన్న ప్రాంతాలను గుర్తించి వారికి అర్థమయ్యే రీతిలో ఓటు నమోదు, ఓటు వినియోగం పై అవగాహన కల్పించాలని, ప్రధాన కూడల్లో హెూర్డింగ్స్, ఫ్లెక్సీలు, ప్రచార రథాలు, స్వయం సహాయక బందాలతో సమావేశాలు, సెల్ఫీ పాయింట్స్, స్థానిక కళాకారులచే ప్రదర్శనలు, నిర్వహించాలని ఆదేశించారు.

అనంతరం ప్రధాన సమావేశ మందిరంలో దివ్యాంగులు వయో వద్ధులు, సీనియర్ సిటిజన్స్ 85 సంవత్సరాలు పైబడిన తదితరులతో కలెక్టర్ ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి హెూం ఓటింగ్ కోసం మండల తహసిల్దార్ కార్యాలయాలు, ఎన్నికల విభాగం సిబ్బంది, మండల అభివద్ధి అధికారుల కార్యాలయాలలో ఫామ్ 12 డి, లభిస్తుందని దాని ద్వారా హెూమ్ ఓటింగ్ కోసం దరఖాస్తు చేసుకోవాలని ఆయన కోరారు. ఈ దరఖాస్తులను పరిశీలించి ఇంటి వద్దకే పోలింగ్ సిబ్బంది వచ్చి మీ ఓటు వేయుటకు ఏర్పాట్లు చేస్తారని తెలిపారు. కావున జిల్లాలోని అర్హులందరూ దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) ఉప ఎన్నికల అధికారి డేవిడ్, స్వీప్ నోడల్ అధికారి జి. మారియన్న, ఫీల్డ్ పబ్లిసిటీ ఆఫీసర్ ఎస్ .శ్రీధర్, ఎన్ వై కే కోఆర్డినేటర్ చింతల అన్వేష్, ఎలక్షన్ సెల్ సూపరింటెండెంట్ పవన్ కుమార్, డిపిఆర్ఓ రాజేంద్రప్రసాద్, పురుషోత్తం, జిల్లా వెల్ఫేర్ అధికారిని వరలక్ష్మి, పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల నమోదు పెంచాలి

- ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి



నవతెలంగాణ-మహబూబాబాద్

ప్రభుత్వ పాఠశాలలో వచ్చే విద్యా సంవత్సరం విద్యార్థుల నమోదు పెంచాలని ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి అన్నారు గురువారం టిఎస్ యూటీఎఫ్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఏ మురళీకష్ణ అధ్యక్షతన స్థానిక గర్ల్స్‌హైస్కూల్‌లో 'ప్రభుత్వ పాఠశాలలు - విద్యార్థుల నమోదు' అనే అంశం పై నిర్వహించిన వర్క్‌షాప్‌లో ప్రధానవక్తగా ఎమ్మెల్సీ నర్సిరెడ్డి హాజరై మాట్లాడుతూ రోజు రోజుకు ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులు తగ్గిపోవడం బాధాకరం అన్నారు. దీనివల్ల ప్రభుత్వ పాఠశాలలు ప్రమాదకర స్థితిలో ఉన్నాయన్నా రు. మహబూ బాబా ద్ జిల్లాలో 742 ప్ర భుత్వ ప్రాథమిక పాఠశాలల్లో 22 591 మంది విద్యార్థులు, 102 ప్రయివేట్ పాఠశాలల్లో 19584 మంది విద్యార్థులు ఉన్నారు. ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలల్లో ఎన్రోల్మెంట్ ఆందోళన కరంగా పడిపోతుంది అన్నారు. ఈ అంతరాలు ప్రభుత్వ పాఠశాలల ఉనికికి, సామజిక అభివృద్ధికి ప్రమాదకరం అన్నారు. తరగతిలో కనీసం 15 మంది విద్యార్థులు ఉండేలా ప్రతి పాఠశాలలో 75 నుండి 100 మంది అంత కంటే ఎక్కువ విద్యార్థులు ఉండే విదంగా తక్కువ విద్యార్థులు ఉన్న పాఠశాలలను విలీనం చేసి విద్యార్థులకు రవాణా సౌకర్యం కల్పిస్తూ ప్రతి ప్రాథమిక పాఠశాలకు తరగతికీ ఒక గదిని, తరగతికీ ఒక ఉపాధ్యాయుడిని, ఒక ప్రధానోపాధ్యాయులను నియమించి, పాఠశాలలో కనీస సౌకర్యాలు కల్పిస్తే పాఠశాలలు బలోపేతం అయ్యే అవకాశం ఉందని అబి ప్రాయపడ్డారు . మధ్యాహ్న భోజన రేట్లను, కార్మికుల వేతనాలు పెంచాలన్నారు. ప్రభుత్వ ప్రాథమికొన్నత పాఠశాలలను అవరసరమున్నచోట ఉన్నత పాఠశాలలుగా అప్‌గ్రేడ్ చేయాలని, అవసరము లేని చోట ప్రాథమిక పాఠశాలలుగా డీ గ్రేడ్ చేయాలనీ అన్నారు. ప్రజలు కోరుకుంటున్న నాణ్యమైన విద్య, వైద్యాన్ని అందించాల్సిన బాధ్యత ప్రభుత్వానిదే అన్నారు. అప్పుడే దేశం, రాష్ట్రం సామజికభివద్ధి చెందుతుందని అన్నారు. దీనికోసం ప్రభుత్వం, ఉపాధ్యాయులు బాధ్యత తీసుకోవాలన్నారు.

ఈ సమావేశంలో రాష్ట్ర కార్యదర్శి ఎస్ మల్లారెడ్డి, పూర్వ రాష్ట్ర కార్యదర్శి బి నర్సింహా రావు, జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్ యాకూబ్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఏ వెంకటేశ్వర్లు, జిల్లా ఉపాధ్యక్షులు ఎన్ స్వప్న, జిల్లా కోశాధికారి కె.నాగమల్లయ్య, జిల్లా కార్యదర్శులు నామవెంకటేశ్వర్లు, పి.మంజుల, డి.హుస్సేన్, ఎం.మంజుల, మండలాల బాధ్యులు జి. సంజీవ, కె.శ్రీనివాస్, ఎం.ప్రవీణ్ కుమార్, కె.రాజశేఖర్, జీవి రమణమ్మ, సిహెచ్. తిరుపతి, ఊధ్యాయులు శ్యామలరావు, కష్ణమూర్తి, శ్రీనివాస్, హరి నాయక్, సురేష్, కుమార్, ప్రసాద్,శైలజ, స్వాతి, రాంజీ, మైసయ్య, లాల్ చందు, భరత్, బాలరాజు, లక్ష్మణ్ రావు, హెూంజీ, తదితరులు పాల్గొన్నారు.

అగ్నిప్రమాదంలో 220 గడ్డిమోపులు దగ్ధం



నవతెలంగాణ-చిన్నగూడూరు

ప్రమాదవశాత్తు నిప్పంటుకొని మండల కేంద్రానికి చెందిన కాగు సంపత్, బొల్లు యాకన్న లకు చెందిన 220 మోపుల గడ్డి దట్టమైన సంఘటన గురువారం చోటుచేసుకుంది. బాధిత కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం సంపత్ కు చెందిన 150 మోపులు, యాకన్నకు చెందిన 70 మోపులు గ్రామ శివారులో వాముగా పేర్చామన్నారు. ప్రమాదవశాత్తు నింపుకొని కాలిపోయినట్టు తెలిపారు. అగ్నిమాపక సిబ్బందికి సమాచారం అందించినప్పటికీ వెంటనే స్పందించకపోవడంతో నష్టం వాటిలిందన్నారు. నష్టం విలువ సుమారు 40 వేలు ఉంటుందన్నారు.

వ్యాపారస్తులు తప్పుడు సమాచారాన్ని నమ్మకండి

- మున్సిపల్ కమిషనర్ పి.శాంతి కుమార్



నవతెలంగాణ-తొర్రూరు

తొర్రూరు వ్యాపారస్తులకు మేము మున్సిపాలిటీ నుంచి ఫోన్ చేస్తున్నామని మీ టాక్స్ పెండింగ్ ఉంది అని చెప్పి కొన్ని ఫేక్ కాల్స్ వస్తున్నాయన్నాయని తమ దష్టికి వచ్చిందని మున్సిపల్ కమిషనర్ పి.శాంతికుమార్ అన్నారు. గురువారం మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ మాట్లాడుతూ నిన్న ఒక సూపర్ మార్కెట్ కి ఒక అగంతక వ్యక్తి ఫోన్ చేసి మీ ట్రేడ్ లైసెన్స్ 9990 రూపాయలు ఈ సంవత్సరం కడితే మీకు పర్మినెంట్ లైఫ్ కార్డు వస్తుందని మరలా టాక్స్ కట్టాల్సిన అవసరం లేదని సదర్ సూపర్ మార్కెట్ కు అగంతక వ్యక్తి ఫోన్ చేసినట్లు, నేను బిల్ కలెక్టర్ ను మాట్లాడుతున్నానని, మరో కాల్ చేసి నేను కమిషనర్ ను మాట్లాడుతున్నాను అని వారితో పదే పదే వాగ్వాదం చేస్తూ ఈ నెంబర్ కి డబ్బులు ఫోన్ పే చేస్తే మీకు పర్మినెంట్ లైఫ్ కార్డ్ వస్తుందని వారితో అనడం జరిగిందన్నారు. పట్టణ ప్రజలకు, వ్యాపారస్తులకు తెలియజేయునది ఏమనగా ఇలాంటి ఫేక్ కాల్స్ ని ఎవరు నమ్మకూడదని అన్నారు. అనంతరం ఆ సూపర్ మార్కెట్ కువెళ్లి వారితో మాట్లాడి వచ్చిన ఫోన్ కాల్పై ఆరా తీశారు. వివరాలు అడిగి తెలుసుకున్నారు. వారు మున్సిపాలిటీకి సమాచారం అందించి చాకచక్యంగా వ్యవహరించినందులకు వారిని ప్రత్యేకంగా అభినందించారు. కార్యక్రమంలో మేనేజర్ కట్టాస్వామి, వార్డ్ ఆఫీసర్లు, బిల్ కలెక్టర్లు పాల్గొన్నారు.

దాహార్తిని తీర్చే ఎందుకే చలివేంద్రం ఏర్పాటు

పట్టణ ప్రజల దాహార్తని తీర్చేందుకే చలివేంద్రాలు ఏర్పాటు చేసినట్లు మున్సిపల్ కమిషనర్ శాంతి కుమార్ అన్నారు. గురువారం పట్టణ కేంద్రంలో ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ ఎదురుగా, హరిపిరాల రోడ్డు దగ్గర రెండు చలివేంద్రాలను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఏఈ రంజిత్, మేనేజర్ కట్టస్వామి, హెల్త్ అసిస్టెంట్ రాజు, వార్డ్ ఆఫీసర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

సీతారాం రెడ్డికి ఘనంగా సన్మానం

నవతెలంగాణ-బయ్యారం

లోక సభ ఎన్నికలలో భాగంగా మహబూబాబాద్ పార్లమెంటులో డోర్నకల్ అసెంబ్లీ నియోజకవర్గం కోఆర్డినేటర్ గా మండల కేంద్రానికి చెందిన జూలకంటి సీతారాంరెడ్డిని నియమించడంపై గురువారం మండల కాంగ్రెస్ నాయకులు శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

చలివేంద్రం ప్రారంభం



నవతెలంగాణ-గార్ల

తీవ్రమైన వేసవికాలంలో ప్రజల దాహార్తిని తీర్చడానికి మండల కేంద్రం లో ఏర్పాటు చేసిన చలివేంద్రం ను సద్వినియోగం చేసుకోవాలని ప్రత్యేక అధికారి కుమార్ స్వామి అన్నారు. స్థానిక నెహ్రూ సెంటర్ లో మేజర్ గ్రామ పంచాయతీ అధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలి వేంద్రాన్ని గురువారం ప్రారంభించి మాట్లాడారు. మండలంలోని సమీప గ్రామాల నుండి వివిధ పనుల నిమిత్తం మండల కేంద్రానికి వచ్చే ప్రజలకు, చిరు వ్యాపారస్తులకు, కార్మి కులకు, ప్రయాణికుల సౌకర్యార్థం త్రాగునీటికి ఇబ్బంది పడకుండా చలివేంద్రం ప్రారంభించినట్లు చెప్పారు. ఈ కార్యక్రమం లో జూనియర్ అసిస్టెంట్ శ్రీనివాస్, పంచాయతీ సిబ్బంది దాస్ తదితరులు ఉన్నారు.

ఘనంగా కంఠమహేశ్వరస్వామి ఆలయ ఆవిష్కరణ



నవతెలంగాణ-మరిపెడ

మహబూబాద్ జిల్లా మరిపెడ మండలం రాంపురంలో కంఠ మహేశ్వర ఆలయం ఆవిష్కరణ గురువారం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ప్రభుత్వ విప్, డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ జాటోత్ రామచందర్ నాయక్ ముఖ్యఅతిథిగా పాల్గొని ఆవిష్కరించారు. గౌడ కులస్తుల ఆరాధ్య దైవం భావించే కంట మహేశ్వర ఆలయం ప్రారంభించుకోవడం అభినందనీయమని కొనియాడారు. గౌడ కులస్తుల కోసం కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని ఈ సందర్భంగా వారికి గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు పెండ్లి రఘువీరారెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, ప్రముఖ జర్నలిస్ట్, ప్రెస్ క్లబ్ కార్యదర్శి వీరాంజి, కంఠమహేశ్వర ఆలయ కమిటీసభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

గ్రామీణ వైద్యులకు గుర్తింపు కార్డులు ఇవ్వాలి

నవతెలంగాణ-గార్ల

గ్రామీణ ప్రజలకు అత్యవసర పరిస్థితుల్లో అండగా ఉంటూ ప్రథమ చికిత్స చేస్తున్న గ్రామీణ వైద్యులకు ప్రభుత్వం గుర్తింపు కార్డులు ఇవ్వాలని ఆర్ ఎంపి, పి ఎంపి వెల్ఫేర్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు రవీంద్ర చారి కోరారు.మండలంలోని మర్రి గూడెం గ్రామ సమీపంలో ఉన్న శ్రీ వేట వేంకటేశ్వర స్వామి ఆలయం ప్రాంగణంలో గోళ్ల మాధవరావు అధ్యక్షతన గురువారం నిర్వహించిన అ సంఘం సమావేశంలో ముఖ్య అతిథులుగా పాల్గొని మాట్లాడారు. అనంతరం గ్రామీణ వైద్యుల వెల్ఫేర్ అసోసియేషన్ మండల నూతన అధ్యక్షుడు గా సురభి శేషగిరి గౌడ్ ను ఎన్నుకున్నారు. నూతనంగా ఎన్నికైన శేషగిరి కి పలువురు గ్రామీణ వైద్యులు అభినందనలు తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా వర్కింగ్ ప్రెస్ డెంట్ నజీర్ అహ్మద్,జిల్లా, మండల నాయకులు సిహెచ్ శ్రీను, కె.కోండల్ రావు, ఎండి జిలాని, జితేందర్ అగర్వాల్, రాజేందర్, మాదార్, ఉపేందర్,వీరభద్రం, కష్ణ, శ్రీధర్,అశోక్,శ్రీను, మధుబాబు, అనిల్, బాప నయ్య తదితరులు ఉన్నారు.

సదరం పత్రాలకు స్లాట్ బుకింగ్ చేసుకోవాలి

నవతెలంగాణ-మహబూబాబాద్

సదరం ధ్రువీకరణ పత్రాలకు అర్హులైన వారు ఈ నెల 5వ తేదీ ఉదయం 11 గంటల నుండి స్లాట్ బుక్ చేసుకోవాలని జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్‌సింగ్ తెలిపారు. స్లాట్ బుక్ చేసుకున్న దివ్యాంగులకు వైకల్య పరీక్షలను ఏప్రిల్ 10,24 తేదీలలో నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ నెల10వ తేదీన రెన్యువల్స్ కు, అదేవిధంగా కొత్తగా సదరం సర్టిఫికెట్ పొందడానికి 24వ తేదీన స్లాట్ బుక్ చేసుకోవాలన్నారు. సదరం క్యాంపులో రెన్యువల్ కోసం 150, కొత్తగా సదరం సర్టిఫికెట్ పొందుటకు 150 మొత్తంగా 300 స్లాట్లు అందుబాటులో ఉంటాయన్నారు. కొత్తగా సదరం సర్టిఫికె ట్ పొందవలసినవారు ముందుగా సమీపంలోని ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రాలలో డాక్టర్లచే వైకల్య నిర్ధారణ పరీక్ష చేయించుకోవాలన్నారు. స్లాట్ బుకింగ్ కొరకు మీసేవలో చార్జి కింద రూ.35లు చెల్లించాలన్నారు.

కరాటే పోటీలకు వెళ్లేందుకు ఆర్థిక సహాయం



నవతెలంగాణ-తొర్రూరు

మలేషియాలో జరిగే ఇంటర్నేషనల్ కరాటే పోటీలకు ఎంపికైన శివతేజ కు ఆర్థిక సహాయం అందించినట్లు యతి రాజారావు పార్కులో వాకర్స్ అసోసియేషన్ గౌరవాధ్యక్షులు పెదగాని సోమయ్య కళావతి తెలిపారు. గురువారం యతిరాజారావు పార్కులో వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మలేషియాలో జరిగే ఇంటర్నేషనల్ కరాటే పోటీలకు ఎంపికైన గాదగాని శివతేజను అభినందించి, మలేషియా వెళ్లేందుకు ఆర్థిక స్తోమత సరిపోకపోవడంతో తన వంతు సహాయంగా 5 వేల రూపాయల ఆర్థిక సాయం అందించామన్నారు. ఫోన్ పే, గూగుల్ పే నెంబర్ 9849080722 సోమ శ్రీధర్ కరాటే మాస్టర్ కు అందజేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

మల్లారంలో చలివేంద్రం ప్రారంభం

నవతెలంగాణ-మల్హర్‌రావు



వేసవిలో ఎండలు భగభగ మండుతున్న నేపథ్యంలో ప్రజల దాహార్తిని తీర్చడానికి ఎంపీడీఓ కే. శ్యాంసుందర్ ఆదేశాల మేరకు మల్లారం గ్రామ పంచాయతీ కార్యాలయ ఆవరణలో గురువారం చలివేంద్రం ఏర్పాటు చేసినట్లు పంచాయతీ కార్యదర్శి చెలుకల రాజు యాదవ్ తెలిపారు. వేసవి ఎండల తీవ్రత దృష్ట్యా, గ్రామ ప్రజల సౌకర్యార్థం, ప్రయాణికుల కోసం, బస్టాండ్ సమీపంలోని గ్రామపంచా యతీ కార్యాలయ ఆవరణలో చలివేంద్రం ఏర్పాటు చేయడం జరి గిందన్నారు. ప్రజలు, ప్రయాణికులు చలివేం ద్రంను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఫీల్డ్ అసిస్టెంట్ సుమలత, గ్రామ ప్రజలు,గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

మంత్రి సీతక్క పరామర్శ

నవతెలంగాణ - ములుగు



ములుగు మండలం లోని పత్తిపల్లి గ్రామానికి చెందిన దాసరి కట్టయ్య, శ్రీపాద బ్రహ్మాచారి సతీమణి, బుర్ర ఐలయ్య గౌడ్ ఇటీవల మృతిచెందారు. గురువారం బాధి త కుటుంబాలను మంత్రి సీతక్క పరామ ర్శించి ఆర్థిక సహాయం అందించారు. అదేవిధంగా వెంకటాపూర్ మండలం లోని లక్ష్మీదేవిపేట గ్రామానికి చెందిన ఎంబటి రవి కుమారుడు, ముదర కోళ్ల రాజేష్ ఇటీవల మృతిచెందగా బాధిత కుటుంబాల ను పరామర్శించి ఆర్థిక సాయం అందజేశారు. మంత్రి వెంట కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర, జిల్లా, బ్లాక్, మండల, గ్రామ నాయకులు, కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

అవగాహన కలిగి ఉండాలి : జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా

నవతెలంగాణ-భూపాలపల్లి



పోలింగ్ ప్రక్రియ నిర్వహణపై అధికారులు అవగాహన కలిగి ఉండాలని, పోలింగ్ కేంద్రంలో ఓటరు స్వేచ్ఛగా, నిష్పక్షపాతంగా ఓటు హక్కు వినియోగించుకునేట్లు చూడాల్సిన బాధ్యత ప్రిసైడింగ్, సహాయ ప్రిసైడింగ్ అధికారులపై ఉందని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి భవేశ్ మిశ్రా తెలిపారు. గురువారం జిల్లా కేంద్రంలోని మాంటిస్సోరి ఉన్నత పాఠశాల, ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో పార్లమెంటు ఎన్నికలు నిర్వహణలో పీఓ, ఏపీఓ సిబ్బందికి నిర్వహిస్తున్న ఒకరోజు శిక్షణ తరగతులను పరిశీలించి దిశా నిర్దేశం చేశారు. ఈవీఎం, వీవీపాట్ వినియోగంపై అవగాహన కలిగి ఉండాలని, నిర్లక్ష్యం వల్ల చిన్న పొరపాటు జరిగినా చర్యలు ఉంటాయని స్పష్టం చేశారు. పోలింగ్ ప్రక్రియలో ఈవిఎం, వివిపాట్ వినియోగం, సీల్ వేయటం, ప్రత్యేక ట్యాగ్, పోలింగ్ కేంద్రంలో ఉపయోగించే అన్ని రకాల స్టాట్యూటరీ, నాన్ స్టాట్యూటరీ ఫారాల గురించి క్షుణ్ణంగా తెలుసుకోవాలని అన్నారు. పోలింగ్ ప్రారంభానికి ముందు ఏజెంట్లకు పోలింగ్ నియమాలపై వివరించాలని, పోలింగ్ ప్రారంభించడానికి 90 నిమిషాల ముందు మాక్ పోలింగ్ నిర్వహించు విధానంపై వివరించాలన్నారు. బ్యాలెట్ గోప్యతను కాపాడేలా ఓటింగ్ కంపార్ట్మెంట్లను ఏర్పాటు చేసుకోవాలన్నారు. పోలింగ్ స్టేషన్ ప్రాంతం, ఓటర్ల వివరాలు తెలిపే నోటీసు బోర్డులు, ఫారం -7 లో పోటీలో ఉన్న అభ్యర్థుల జాబితాను పోలింగ్ స్టేషన్ బయట ఏర్పాటు చేయాలన్నారు. ప్రిసైడింగ్ ఆఫీసర్ హ్యాండ్ బుక్ ప్రకారం అన్ని పత్రాలను సీల్ చేయాలని తెలిపారు.

ఎన్నికల విధుల్లో పాల్గొనే పిఓ, ఓపిఓలకు ఓటు హక్కు వినియోగానికి ఫా రం-12 ద్వారా పోస్టల్ బ్యాలెట్ జారీ చేస్తున్నామని, త ప్పులు లేకుండా పకడ్బందీగా నమోదు చేయాలన్నారు. పోస్ట ల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కు ఉన్న ప్రాతంలో ఓటు హక్కు న వినియోగించడానికి ప్రత్యేక సెలవు మంజూరు చేస్తా మని, అలాకాకుండా పనిచేస్తున్న ప్రాంతంలో ఓటు హక్కు వినియోగించుకోవడానికి మరొక అవకాశం ఉందని, అన్నా రు. పోలింగ్ కేంద్రాల్లో పోలింగ్ ప్రక్రియను వెబ్ కాస్టింగ్ ద్వారా పర్యవేక్షిస్తారని తెలిపారు. ఎలాంటి పొర పాట్లు రా కుండా ఎన్నికల నిర్వహణ నూరు శాతం విజయవంతం చేయాలని కోరారు. పోలింగ్ కేంద్రాల్లో వేసవి దృష్ట్యా ఓఆర్ ఎస్ ప్యాకెట్లు, అత్యవసర మందులు అం దుబాటులో ఉంచా లన్నారు. అనంతరం పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా పోలింగ్ ప్రక్రియపై అవగాహన కల్పించారు. ఈ రోజు 560 మంది శిక్షణా కార్యక్రమానికి హాజరు కావాల్సి ఉండగా 22 మంది గైర్హాజరయ్యారని వారందరికి షో కాజ్ నోటీస్‌లు జారీ చేయాలని తెలిపారు. శిక్షణ కార్యక్రమానికి హాజరు కాలేకపోయిన సిబ్బంది 6వ తేదీన నిర్వహించే శిక్షణకు హాజరు కావాలని, గైర్హాజరైన సిబ్బందిపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమాల్లో సిబ్బంది మేనేజ్మెంట్ నోడల్ అధికారులు శామ్యూల్, అవినాష్, పోస్టల్ బ్యాలెట్ నోడల్ అధికారి నారా యణరావు, బీసీ సంక్షేమ అధికారి శైలజ, ఆర్డీఓ మంగిలాల్ తదితరులు పాల్గొన్నారు.

నిరుపేద ఆడకూతురి పెండ్లికి మంత్రి సీతక్క చేయూత



నవతెలంగాణ - ములుగు

ములుగు మండలం గుర్తూరు తండా గ్రామానికి చెందిన ఆడబిడ్డ మూడు అఖిల పెండ్లికి రాష్ట్ర పంచాయితీ రాజ్, గ్రామీణాభివృద్ధి స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ దనసరి సీతక్క చేయూతనందించి మానవత్వం చాటుకున్నారు. మూడు అఖిల ఇటీవల తల్లీదండ్రులను కోల్పోగా కాంగ్రెస్ పార్టీ నాయకులు మంత్రి సీతక్క దృష్టికి తీసుకెళ్లారు. స్పందించిన మంత్రి అఖిల వివాహానికి ఆర్థిక సాయం అందించారు. ఈ సందర్భంగా స్థానిక కాంగ్రెస్ నాయకులు మంత్రికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు బానోత్ రవి చందర్, కాంగ్రెస్ పార్టీ ములుగు మండల అధ్యక్షులు ఎండీ చాంద్ పాషా, వర్కింగ్ కమిటీ అధ్యక్షులు నల్లెల భరత్ కుమార్, సహకార సంఘం చైర్మన్ బొక్క సత్తి రెడ్డి కొండం రవీందర్ రెడ్డి, మాజీ సర్పంచ్ అమర్ సింగ్ నసీరుద్దీన్, గ్రామ కమిటీ అధ్యక్షులు జోష్, మైనార్టీ సెల్ జిల్లా కార్యదర్శి ఎండీ ఆజ్జు యూత్ కాంగ్రెస్ ములుగు పట్టణ అధ్యక్షులు అభినవ్, గుంటోజు నిరంజన్,రాజు తదితరులు పాల్గొన్నారు.

108,102 సర్వీసుల పట్ల అవగాహన



నవతెలంగాణ-మొగుళ్ళపల్లి

మండలకేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో 108,102 సర్వీసులపై ఆశ వర్కర్లకు,ఏఎన్ఎంలకు మెడికల్ ఆఫీసర్ నాగరాణి ఆధ్వర్యంలో ఉమ్మడి వరంగల్ జిల్లాల ప్రోగ్రాం మేనేజర్ శివకుమార్, భూపాలపల్లి జిల్లా మేనేజర్ మేరుగు నరేష్ గురువారం అవగాహన కల్పించారు. నూతనంగా ఏర్పడిన 108 నియానటల్ అంబులెన్స్ ని అప్పుడే పుట్టిన పిల్లల నుండి మూడు సంవత్సరాల వరకి ఏ విధంగా ఉపయోగించుకోవాలో, దానిలో ఉన్న అత్యాధునిక పరికరాల టెక్నాలజీ గురించి వివరించారు. గర్భిణీలు ప్రసవం జరిగే వరకు ఇట్టి సేవలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. 108 సర్వీస్, 102 సర్వీస్, ఎఫ్‌హెచ్ఎస్ సర్వీస్ కూడా ఉపయోగించుకోవాలని అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హెల్త్ అసిస్టెంట్ బిక్షపతి, 108 సిబ్బంది, ఎమర్జెన్సీ మెడికల్ టెక్నీషియన్, పైలట్ విజేందర్ సూపర్వైజర్ పాల్గొన్నారు.

జెడ్పీటీసీ పరామర్శ

నవతెలంగాణ-చిట్యాల

మండలంలోని గాంధీనగర్(జడలపేట) గ్రామానికి చెందిన బొట్ల రమేష్ ఇటీవల యాక్సిడెంట్‌లో మృతిచెందాడు. గురువారం బాధిత కుటుంబాన్ని జెడ్పీటీసీ గొర్రె సాగర్ పరామర్శించి రూ.1000 ఆర్థిక సాయం అందజేశారు. ఆయన వెంట జడల్‌పేట ఎంపీటీసీ బొమ్మనపల్లి సమ్మిరెడ్డి, నాయకులు నల్ల దేవేందర్‌రెడ్డి, బాయగని గణపతి, మెరుగు సారంగపాణి, మాజీ ఎంపీటీసీ రత్న మొగిలి మడికొండ రవి, బొనగిరి సదయ్య, తదితరులు పాల్గొన్నారు.

మాజీ స్పీకర్ సిరికొండ పరామర్శ

నవతెలంగాణ-చిట్యాల

మండలంలోని చింతకుంట రామయ్యపల్లి గ్రామంలో జెట్టి మల్లయ్యయాదవ్ ఇటీవల మృతిచెందాడు. గురువారం బాధిత కుటుంబ సభ్యులను మాజీ స్పీకర్, ఎమ్మెల్సీ సిరికొండ మధుసూదనాచారి పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

7న మహాసభ : ఎస్టీయూఎస్



నవతెలంగాణ -కోల్‌బెల్ట్

ఈనెల 7న రామగుండం రీజియన్‌లో జరిగే తెలంగాణ సింగరేణి ఉద్యోగుల సంఘం మహాసభను విజయవంతం చేయాలని ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కామెర గట్టయ్య పిలుపునిచ్చారు. గురువారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని సంఘం కార్యాలయం బాతల రాజ్ భవన్‌లో భూపాలపల్లి ఏరియా కార్యదర్శి నామాల శ్రీనివాస్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో మహాసభల పోస్టర్ ఆవిష్కరించి గట్టయ్య మాట్లాడారు. సింగరేణి సంస్థతోపాటు అనుబంధ పరిశ్రమలను అభివృద్ధి చేయాలని ప్లానింగ్ కమిషన్ సూచించినప్పటికీ ఉమ్మడి ఆంధ్ర రాష్ట్రంలో సింగరేణి నిర్లక్ష్యానికి గురైందని ఆవేదన వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ రెండు దఫాల పాలనలో ఎలాంటి ప్రయోజనం చేకూరలేదని, 63,000 మంది కార్మికులు ఉన్న సింగరేణిలో 39 వేల మంది కార్మికులకు కుదించబడ్డారని అన్నారు. ఓపెన్ కాస్టులు పెరిగాయని, ప్రైవేటీకరణ, కాంట్రాక్టు ఉద్యోగుల పెరిగిపోయారని ధ్వజమెత్తారు. మహాసభలకు ముఖ్య అతిథులుగా టీజేఎస్ అధ్యక్షులు ప్రొఫెసర్ కోదండరాం, తెలంగాణ విద్యావంతుల వేదిక రాష్ట్ర నాయకులు గురజాల రవీందర్, అంబటి నాగన్న, హెచ్ఎంఎస్ రాష్ట్ర అధ్యక్షులు రియాజ్ అహ్మద్, ఐఎఫ్టియు రాష్ట్ర నాయకులు టి శ్రీనివాస్, కే విశ్వనాథ్, ఎఐఎఫ్‌టియు రామన్న తదితరులు హాజరవుతారని తెలిపారు. అనంతరం సంఘం డిమాండ్ల సాధన అంశాలపై వివరించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ జన సమితి జిల్లా కన్వీనర్ రత్నం కిరణ్, టిఎస్‌యుఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు కాసర్ల ప్రసాద్ రెడ్డి, దాసరి జనార్ధన్, ఏరెంటి శ్రీధర్, కలకోటి లింగన్న, రమేష్, డి సుదాకర్, తదితరులు పాల్గొన్నారు.

గోదావరి కరకట్ట స్థలాలను కలెక్టర్ పరిశీలన

నవతెలంగాణ-ఏటూరునాగారం ఐటిడిఏ



ములుగు జిల్లా ఏటూరునాగారం, మంగపేట మండలాల మధ్యలో ఉన్న గోదావరి ముంపు ప్రాంతాల్లో నిర్మించే కరకట్ట పనులు, నిర్మాణ స్థలాన్ని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి పరిశీలించారు. గురువారం గోదావరి నది పరివాహక ముంపు ప్రాంతాలలో కరకట్ట నిర్మాణం కోసం ఏటూరునాగారం మండలం రాంనగర్, కోయ గూడెం ఎల్లాపురం, రామన్నగూడెం ప్రాంతాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... రాంనగర్ ప్రాంతంలో 102 ఎకరాల స్థలాన్ని 6 కిలోమీటర్ల కరకట్ట నిర్మాణం కోసం 2022 లో సర్వే పూర్తి అయ్యిందని, మంగపేట మండలంలో పొద్మూరు ముంపు ప్రాంతాలకు 2.5 కిలోమీటర్ల నూతన కరకట్ట నిర్మాణం కోసం 25 ఎకరాల స్థల సర్వే 2022లో పూర్తైందన్నారు. పను లు కూడా మొదలు పెడుతామని, రైతులు, ప్రజలు సహకరించాలని కోరారు. కరకట్ట పనులు వేగంగా పూర్తయ్యేలా చూడాలని అధికారులను ఆదేశించారు. అనంతరం ఏటూరునాగారం మండలం ముళ్లకట్ట గ్రామంలో మిరప తోటలను సందర్శించారు. కాలానుగుణంగా పంట మార్పిడి చేయాలని సూచించారు. లాభదాయకమైన పంటలపై అవగాహన, నాణ్యమైన విత్తనాల గురించి రైతులకు అవగాహన సదస్సులు నిర్వహించాలని జిల్లా వ్యవసాయ, ఉద్యాన అధికారులను ఆదేశించారు.

మంగపేట : ముంపు ప్రాంతాల రక్షణకు నూతన కరకట్ట నిర్మాణం అవసరమైన నేపథ్యంలో గురువారం జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి మండ లంలోని గోదావరి నది పరివాహక గ్రామాల్లో పర్య టించి కరకట్ట నిర్మాణానికి స్థలాలను పరిశీలించారు. వరదల మూలంగా ప్రతి సంవత్సరం వందల ఎకరాల వ్యవసాయ భూములు కోతకు గురవుతూ గోదా వరిలో కలసిపోతున్న నేపథ్యంలో రైతులు, పరి వాహక గ్రామల ప్రజలు పలు సందర్భాల్లో అధికా రులకు, ప్రజా ప్రతినిధులకు కరకట్ట నిర్మాణం చేయా లని విన్నవించారు. దీంతో కలెక్టర్ నూతన కరకట్ట నిర్మాణం కోసం మండలంలో పర్యటించారు.

ఆయా కార్యక్రమాల్లో కలెక్టర్ వెంట జిల్లా అదనపు కలెక్టర్(రెవెన్యూ) సీహెచ్ మహేందర్ జీ, చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ విజయ భాస్కర్, ఎస్ఈ మోహన్‌రావు, ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ జగదీష్, జిల్లా వ్యవసాయశాఖ అధికారి విజయ్ చందర్, జిల్లా ఉద్యానవనశాఖ అధికారి వేణు, జేఈ, ఏఈ, తహసీల్దార్ జగదీష్, ఆర్ఐ కిరణ్ తదితరులు ఉన్నారు.

ఉపాధి హామీ కూలీలకు వసతులు కరువు



నవతెలంగాణ-మంగపేట

జాతీయ గ్రామీణ ఉపాధి హామీ కూలీలకు పనుల వద్ద వసతులు కల్పించడంలో అధికారులు విఫలమయ్యారని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి జాగటి చిన్న అన్నారు. గురువారం ఉపాధి హామీ పనులను పార్టీ నాయకులతో కలసి సందర్శించి ఆయన మాట్లాడారు. మండలంలోని అన్ని గ్రామాల్లో ఉపాధి హామీ పనులు జోరుగా నడుస్తున్నాయని అన్నారు. అయితే పనులు చేస్తున్న కూలీలకు కనీస సౌకర్యాలు కల్పించడం లేదన్నారు. టెంట్లు, నీటి వసతి, ఫస్ట్ ఎయిడ్ కిట్లు లేక కూలీలు ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఎర్రటి ఎండలో కష్టపడి పని చేస్తే కూలీలకు డబ్బులు అందడం లేదని అన్నారు. అధికారులు స్పందించి వసతులు కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధి కూలీలు జే వెంకన్న, ఏ సుమన్, ఎల్ నరసింహారావు, సీహెచ్ నరేష్, డి వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి హామీని సద్వినియోగం చేసుకోవాలి : జెడ్పీ సీఈఓ

నవతెలంగాణ-చిట్యాల



జాతీయ ఉపాధి హామీ పనులను కూలీలు సద్వినియోగం చేసుకోవాలని జెడ్పీ సీఈవో విజయలక్ష్మి అన్నారు. గురువారం మండలంలోని చిట్యాల, చల్లగరిగ గ్రామ పంచాయతీల్లోని మామిడికుంట ఊర చెరువులను ఫిష్ బ్రీడింగ్ పాండ్స్ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా కూలీలతో ఆమె మాట్లాడుతూ ఉదయం పూట పనికి వచ్చి కొలతల ప్రకారం పని చేస్తే రోజుకు 300 రూపాయలు వస్తాయని కూలీలకు సూచించారు. ప్రతి ఒక్కరు ఉపాధి హామీ కూలి పనులను సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఏపీఓ హలీం, టీఏ, ఎఫ్ఏఎస్, టిఎస్ఎస్ఎం ఎస్ మేట్స్, కూలీలు తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల నిబంధనలు విధిగా పాటించాలి : డీఎస్పీ సంపత్‌కుమార్

నవతెలంగాణ-చిట్యాల



ఎన్నికల నిబంధనలను ప్రతి ఒక్కరు విధిగా పాటించాలని, యువత మత్తుపదార్థాలకు బానిస కావొద్దని డీఎస్పీ సంపత్‌కుమార్ అన్నారు. గురువారం మండలంలో ఒంటిపతండా, అందుకు తండా, అమ్లెట్ గ్రామాలలో చిట్యాల సీఐ మల్లేష్ యాదవ్ ఆధ్వర్యంలో కార్డెన్ సర్చ్ నిర్వహించారు. సరైన ధృవపత్రాలు, నంబర్ ప్లేట్లు లేని 24 ద్విచక్ర వాహనాలు, 2 ఆటోలు సీజ్ చేశారు. అలాగే 25 లీటర్ల ప్రభుత్వ నిషేధ గుడుంబా, 500 లీటర్ల బెల్లం పానుకం ధ్వంసం చేసి ఇద్దరిపై కేసు నమోదు చేశారు. ఈ సందర్భంగా డీఎస్పీ మాట్లాడుతూ భయభ్రాంతులకు గురికాకుండా ప్రజాస్వామ్యం కల్పించిన ఓటు హక్కును నిర్భయంగా వినియోగించుకోవాలని సూచించారు. అసాంఘిక శక్తుల నుండి ఎటువంటి సమస్య ఎదురైనా వెంటనే డయల్ 100కు సమాచారం ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. యువత విద్యపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని, గాంజా, గుట్కా, గుడుంబా, గ్యాంబ్లింగ్ లాంటి వాటి దూరంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ జి శ్రావణ్ కుమార్, రేగొండ ఎస్సై రవికుమార్, టేకుమట్ల ఎస్సై ప్రసాద్, సిబ్బంది, సీఆర్పీఎఫ్ సిబ్బంది పాల్గొన్నారు.

మాదిగల ద్రోహులు మల్లికార్జున ఖర్గే, సీఎం రేవంత్ రెడ్డి

ఎంఎస్పీ జిల్లా అధ్యక్షులు మడిపల్లి శ్యాంబాబు



నవతెలంగాణ-ములుగు

కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాదిగల ద్రోహులని ఎంఎస్పీ జిల్లా అధ్యక్షులు ముడిపల్లి శ్యాంబాబు విమర్శించారు. ములుగు మండల అధ్యక్షులు దూడపాక రాజు ఆధ్వర్యంలో గురువారం ఖర్గే, రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మలను దహనం చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో శాంబాబు మాట్లాడారు. తెలంగాణలో 17 పార్లమెంటు స్థానాలు ఉంటే ఒక్క సీటు కూడా మాదిగలకు కేటాయించకపోవడం బాధాకరమని అన్నారు. మల్లికార్జున ఖర్గే తన మాల కులస్తులకే ఎంపీ సీట్లు కేటాయిస్తున్నారని అన్నారు. మాదిగ జనాభా 75 శాతం ఉన్న ఇవ్వవలసిన మూడు స్థానాలలో రెండు సీట్లు కూడా కేటాయించకుండా అనిచివేతకు గురి చేస్తున్నారన్నారు. ప్రస్తుత పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్‌ను ఓడిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో మహాజన సోషలిస్టు పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు మరాఠీ రవీందర్, వావిలాల సాంబశివరావు, సబ్ డివిజన్ ఇన్‌చార్జి ఎంపెల్లి శంకర్, గోవిందరావుపేట మండలం అధ్యక్షులు తోకల రాంబాబు, జిల్లా నాయకులు బొచ్చు అరవింద్, తదితరులు పాల్గొన్నారు.

నామమాత్రంగానే మంకీ ఫుడ్ కోర్ట్స్ !

కోతుల బెడదతో జనం ఇక్కట్లు - నిర్లక్ష్యం వీడని అధికారులు ?

నవతెలంగాణ-భూపాలపల్లి



జిల్లా ప్రజలను కోతుల బెడద కంటి మీద కునుకు లేకుండా చేస్తోంది. ఆహారం దొరక్క గ్రామాల్లో ఇండ్ల మీద, పంట పొలాల మీద పడి ప్రజలు, రైతులను ఇబ్బందులకు గురి చేస్తున్న పరిస్థితి నెలకొంది. దీంతో ప్రజలు బయటికి వెళ్లాలంటేనే భయాందోళనకు గురవుతున్నారు. గుంపులు గుంపులుగా సంచరిస్తూ ప్రజలపై దాడి చేస్తున్నాయి. వాటి నుంచి తప్పించుక బోయి ఎంతో మంది గాయాల పాలైన పరిస్థితి ఉంది. భూపాలపల్లి మున్సిపాలిటీ పరిధిలో సింగరేణి రిటైర్డ్ కార్మికుడు చెట్లకు నీళ్ళు పడుతుంటే 10కి పైగా కోతులు అతని పై దాడి చేయడంతో తీవ్ర రక్త స్రావం అయింది. వెంటనే స్థానికులు ఆస్పత్రికి తరలించారు. పట్టణంలోని పలు వార్డులలో కోతుల బారిన పడి గాయాలైన వారూ ఉన్నారు. జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్‌లో కోతుల బెడదతో చిరు వ్యాపారులు తీవ్రంగా నష్టపోతున్నారు. చేసేదేమీ లేక చిన్నచిన్న ఇనుప జాలీలు ఏర్పాటు చేసుకొని బతుకు జీవుడా అంటూ కాలం వెళ్లదీస్తున్నారు. జిల్లా కేంద్రంతో పాటు జిల్లా వ్యాప్తంగా 12 మండలాల్లోని 241 గ్రామ పంచాయతీల్లోనే ఇదే పరిస్థితి నెలకొంది. ఇక మహిళలు, వృద్ధులు, చిన్నపిల్లలు ఒంటరిగా బయటకు వెళ్లాలంటేనే జంకుతున్నారు. అలాగే రైతులు కూడా తీవ్ర భయాందోళన చెందుతున్నారు. చేతికి వచ్చిన పంటలు ఆగం చేస్తుండటంతో ఇబ్బందులుపడుతున్నామని రైతులు వాపోతున్నారు. వరి, మొక్కజొన్న, పెసర, వేరుశనగ, కూరగాయల పంటలు దెబ్బతింటున్నాయని పేర్కొంటున్నారు. అయితే కోతులను పట్టణాల నుండి అడవీ ప్రాంతాల్లోనే ఉండే విధంగా మంకీ ఫుడ్ కోర్టు ఏర్పాటు చేయాలని గతంలోనే ప్రభుత్వం నిర్ణయించింది. అడవీ లోనే పండ్ల మొక్కలను నాటడం, వాటిని సంరక్షించడం లాంటి చర్యలు చేపట్టాల్సి ఉంది. జయశంకర్ జిల్లాలో మంకీ ఫుడ్ కోర్ట్స్ ఉన్నాయని అధికారులు చెబుతు న్నా క్షేత్ర స్థాయిలో నామా మాత్రమంగానే ఫుడ్ కోర్ట్స్ ఏర్పాటు చేసి చేతులు దులుపుకున్న పరిస్థితి ఉంది. దీంతో కోతుల బెడద రోజురోజుకు తీవ్రతరం అవు తున్నద ని జిల్లా ప్రజలు పేర్కొంటున్నారు. అయినా పంచాయతీ, అటవీశాఖ, మున్సిపల్ అధికారులు స మస్యను పరిష్కరించడంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తు న్నట్టు ఆరోపణలొస్తున్నాయి. ఫారెస్ట్ అధికారులు సైతం కోతుల బెడద సమస్య పరిష్కారానికి కనీసం సమీక్ష చేయక పోవడం వారి నిర్లక్ష్యానికి నిదర్శనం. ఇప్పటికైనా సంబంధిత అధికారులు, ప్రజా ప్రతిని ధులు, పాలకులు స్పందించి కోతుల బెడద సమస్య పరిష్కరించి పూర్తిస్థాయిలో మంకీ ఫుడ్ కోర్ట్స్ ఏర్పాటు చేయాలని ప్రజలు వేడుకుంటున్నారు.

ఘనంగా నాగులమ్మ జాతర

నవతెలంగాణ -తాడ్వాయి

మండలంలోని పంబాపూర్ గ్రామంలో బుధవారం, గురువారం నాగులమ్మ జాతర ఘనంగా నిర్వహించారు. తొలుత అమ్మవారికి ప్రత్యేక పూజలు అర్చనలు, అభిషేకాలు చేశారు. ప్రధాన పూజారి ఆగబోయిన సమ్మయ్య, సమ్మక్క ఆధ్వర్యంలో సురగుండయ్య గుట్ట నుండి నాగులమ్మను తీసుకొచ్చారు. ఆదివాసి సంప్రదాయాల ప్రకారం డోలు వాయిద్యాలతో, ఆదివాసి నృత్యాలతో ఘనంగా నిర్వహించారు. వడ్డెలుగా ఎల్లబోయిన వంశస్థులు నిర్వహించారు. తమ కుటుంబాలను సల్లగా చూడాలని ముక్కులు చెల్లించుకున్నారు. అనంతరం ఇర్సాకులు భక్తులు అన్నదానం చేశారు. గ్రామంలోని ప్రజాప్రతినిధులు, నాయకులు గ్రామస్తులు గ్రామ పెద్దలు మహిళలు యూత్ నాయకులు, వివిధ గ్రామాల ప్రజలు తదితరులు పాల్గొన్నారు.





నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
6
జయశంకర్
ములుగు - భూపాలపల్లి
శుక్రవారం | ఏప్రిల్ 05, 2024 | www.navatelangana.com

6న తెలంగాణ జన జాతర బహిరంగ సభ

బ్లాక్ కాంగ్రెస్ కమిటి అధికార ప్రతినిధి భాస్కర వెంకటరమణ

నవతెలంగాణ-మహాదేవపూర్

ఈనెల 6 వ తేదీ నాడు రంగారెడ్డి జిల్లా తుక్కుగూడ లో .టీజీపీసీసీ అధ్యక్షుడు, ముఖ్య మంత్రి, రేవంత్ రెడ్డి గారి అధ్వర్యంలో నిర్వహించే కాంగ్రెస్ పార్టీ జాతీయ మెనిఫెస్టో విడుదల కార్యక్రమంకు ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, కాంగ్రెస్ పార్టీ అగ్ర నేతలు రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు హాజరు అవుతున్నారు. ఈ జన జాతర బహిరంగ సభలో రాష్ట్రానికి సంబందించిన పలు విషయాలను జాతీయ కాంగ్రెస్ మేని ఫెక్టో ఛైర్మెన్, మంత్రి, శ్రీధర్ బాబు రూపొందించిన తెలంగాణ రాష్ట్రానికి సంబందించిన జాతీయ మేనిపెస్టోను కాంగ్రెస్ పార్టీ అతిరథ మహారథులు అవిస్కరించనున్నారు. మహాదేవపూర్ బ్లాక్ కాంగ్రెస్ కమిటి పరిధి కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అన్ని అనుబంధ విభాగాల నాయకులు, కార్యకర్తలు, శ్రీధర్ బాబు గారి అభిమానులు, శీను బాబు అభిమానులు తుక్కుగూడ జన జాతర బహిరంగ సభలో పెద్ద ఎత్తున పాల్గొని మంత్రి,శ్రీధర్ బాబు, శ్రీను బాబు గారి నాయకత్వంను బలపరచాలని బ్లాక్ కాంగ్రెస్ కమిటి అధికార ప్రతినిధి భాస్కర వెంకటరమణ కోరారు.

రెండు పూటలా 'ఉపాధి' పనులు

ఉదయం, సాయంత్రం వెళలో హాజరు ఆచరణలో సాధ్యమేనా ?

నవతెలంగాణ-మల్హర్‌రావు

వేసవి తీవ్రత నేపథ్యంలో కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ఉపశమన చర్యలు చేపట్టాయి. కూలీలు వడదెబ్బకు గురికాకుండా పని వేళల్లో మార్పులు తీసుకొచ్చాయి.మహాత్మగాంధీ జాతీయ గ్రామీణ ఉపాదిహామీ పథకాన్ని కూలీలు కల్పతరువుగా మలుస్తుండగా తాజా నిర్ణయంతో భిన్నాభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ఈ నేపథ్యంలో కొత్త సంస్కరణలపై అధికారులు క్షేత్ర స్థాయిలో పర్యవేక్షిస్తున్నారు. వేసవి కారణంగా నిరంతరం పని చేస్తే ఎండ తీవ్రతకు గురైయ్యే అవకాశం ఉన్నందున రెండు పూటలా పని దినాన్ని అమల్లోకి తీసుకొచ్చింది. ఉదయం పూట, సాయంత్రం వెళలో మొత్తం 5 గంటల పాటు పని చేసేలా సంస్కరణలు రూపొందించారు.

మండలంలో మొత్తం 15 గ్రామలున్నాయి.8,441, ఇందులో కూలీల సంఖ్య 18,752 కాగా కూలి కుటుంబాలు 4,178 ఉన్నాయి. దీనికి గాను రోజుకు సగటున 11,079 పైగా కూలీలు హజరౌవుతున్నారు. ఎన్ఎంఎంఎస్ యాప్ ద్వారా పని చేసే కూలీల సంఖ్యతో పాటు చిత్రాన్ని సెల్ ఫోన్ ద్వారా ఆన్లైన్లో పొందపరుస్తుండగా ఉన్నతాధికారులకు పర్యవేక్షణ సులువుగా అవుతుంది. పనితీరుకు సంబంధించిన ఫొటోలను అప్లోడ్ చేయడం పథకం పారదర్శకంగా ఉండేలా సాఫ్ట్‌వేర్‌లో మార్పులు తెచ్చారు. కేంద్రం ఉత్తర్వుల నేపథ్యంలో జాబ్ కార్డులు ఉన్న కూలీల కుటుంబాలు ఉదయం 6 నుంచి 11 వరకు, సాయంత్రం 4 గంటల నుంచీ పనులకు హాజరు కావాలి.మధ్యాహ్నం విరామం ఇచ్చారు. పని వద్ద పర్యవేక్షణ చేస్తున్న మెటీలు వారికి కేటాయించిన కోడ్ ఆధారంగా ఉదయం,మధ్యాహ్నం వెళలో ఎంతమంది వచ్చారనేది రెండు సార్లు కూలీల పేర్లను మాస్టర్ లో నమోదు చేయాలి. ఫొటోలు సైతం రెండుసార్లు తీయాలి. గ్రామాల్లో దూర ప్రాంతాలకు వెళ్లి పని చేసేవారికి మధ్యాహ్నం విరామం సమయంలో ఇంటికెళ్ళేందుకు అవకాశం ఉండదు. దగ్గరలో పనిచేసేవారికి వెసులుబాటు ఉంటుంది. అయితే రెండు పూటలా పనులు చేయలేమని కూలీలు వాపోతున్నారు.వ్యక్తిగత శుభ్రతతో ఇక్కట్లు పడతామని, పని ప్రదేశాల్లో సౌకర్యాలు కల్పించాలని తప్పా రెండు పూటలా పని చేయడమంటే అసాధ్యం అంటున్నారు. మస్టర్ రెండుసార్లు హాజరు నమోదు కూడా ఇబ్బందితో కూడుకున్న పనని ఉపాదిహామీ సిబ్బంది అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.



మండలంలో ఇలా...

మండలంలో గ్రామాలు	-15
జాబ్ కార్డులున్న కుటుంబాలు	-8,441
కూలీల సంఖ్య	-18,752
మహిళ కూలీల సంఖ్య	-7,896
వంద రోజులు పని చేసిన కుటుంబాలు	-33
రోజువారీ కూలి	-రూ.300

క్షేత్రస్థాయిలో అవగాహన.....

మండలంలో ఉపాదిహామీ అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి అవగాహన కల్పిస్తున్నారు.ఉపాది పథకంలో కొత్తగా వచ్చిన సంస్కరణ ఆధారంగా పనులను పారదర్శకంగా నిర్వహించేలా చర్యలు చేపడుతున్నారు.ప్రస్తుతం అవగాహన కల్పిస్తుండగా ఆచరణలో రెండు మూడు వారాల్లో తప్పకుండా అమలు అవుతుందని అధికారులు చెబుతున్నారు.పని వెళలో మార్పు అనేది కూలీల రక్షణ కోసమేనని అధికారులు చెబుతున్నారు.కానీ మహిళ కూలీలు మాత్రం తీవ్రమైన ఇబ్బందులు పడుతామని వాపోతున్నారు.

బీజేపీ మండల అధ్యక్షుడుగా ప్రబాకర్

నవతెలంగాణ-మల్హర్‌రావు

పెద్దపల్లి జిల్లాలోని మంథని, అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలోని తొమ్మిది మండలాలకు నూతన మండల అధ్యక్షులను నియమిస్తూ పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు చంద్రుపట్ల సునీల్ రెడ్డి నియామకం ఉత్తర్వులు జారీ చేశారు. మంథని నియోజకవర్గం లోని మల్హర్‌రావు మండల అధ్యక్షులుగా ముడుతనపల్లి ప్రభాకర్‌ను రెండో దఫా అధ్యక్షులుగా నియమించారు. అలాగే నియోజకవర్గంలో ఉన్న మంథని పట్టణ అధ్యక్షులుగా సబ్బాని సంతోష్, మంథని మండల అధ్యక్షులుగా వీరవేన రాజేందర్, కమాన్పూర్ మండల అధ్యక్షులుగా జంగపల్లి అజయ్, రామగిరి మండల అధ్యక్షులుగా ములుమూరి శ్రీనివాస్, ముత్తారం మండలం అధ్యక్షులుగా బిరుదు గట్టయ్య, కాటారం మండల అధ్యక్షులుగా బండం మల్లారెడ్డి, మహాముత్తారం మండల అధ్యక్షులుగా మేడిపల్లి పూర్ణ చందర్, మహాదేవ్ పూర్ మండల అధ్యక్షులుగా ఆకుల శ్రీధర్, పలిమెల మండల అధ్యక్షులుగా కోయాల్కర్ నిరంజన్ లను నియమిస్తూ గురువారం చంద్రుపట్ల సునీల్ రెడ్డి నియామకం ఉత్తర్వులు జారీ చేశారు. ఈ నియామకం తక్షణమే అమలు అవుతుందని అన్నారు. కాగ తన పై నమ్మకంతో రెండో సారి మండల అధ్యక్ష పదవి బాధ్యతలు ఇచ్చినందుకు ప్రభాకర్ ప్రత్యేక కతజ్ఞతలు తెలియజేశారు.

చల్ల నారాయణ రెడ్డి ఆశీర్వచనాలు

నవతెలంగాణ-మహాదేవపూర్

మండలంలోని అంబట్ పల్లి గ్రామానికి చెందిన బండం విజయలక్ష్మి-ఎల్లారెడ్డి కుమార్తె మౌనిక రెడ్డి-సనత్ రెడ్డి వివాహ వేడుక గురువారం జరిగింది. మహాదేవపూర్ మండలం అన్నారం గ్రామానికి చెందిన వెన్నపురెడ్డి రాజేశ్వరి-బాపు రెడ్డి కుమారుడు దేవేందర్ రెడ్డి-సన్విత రెడ్డి వివాహం జరిగింది. కాటారం మండలం కొత్తపల్లి గ్రామానికి చెందిన తోడే యశోద-మాధవరెడ్డి కుమారుడు రాజకుమార్ రెడ్డి-తేజశ్రీ వివాహ వేడుకలు జరిగాయి.

ఖబర్దార్ రేవూరి ప్రకాష్ రెడ్డి...

మంద కృష్ణ మాదిగను విమర్శించే స్థాయి నీకు లేదు
ఎమ్మార్పీఎస్, ఎంఎస్పి జిల్లా ఇన్చార్జి గాజుల బిక్షపతి

నవతెలంగాణ-భూపాలపల్లి

పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి ఖబర్దార్... ఎమ్మార్పీఎస్ జాతీయ అధ్యక్షులు మందకష్ణ మాదిగను విమర్శించే స్థాయి నీది కాదు అని ఎమ్మార్పీఎస్, ఎంఎస్పి జిల్లా ఇన్చార్జి గాజుల బిక్షపతి అన్నారు. గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ... 30 సంవత్సరాలుగా ఏబిసిడి వర్గీకరణ కోసం ఉద్యమాలు చేస్తున్న ఘనత మందకష్ణ మాదిగకే దక్కుతుందన్నారు. మాదిగ జాతి ఓట్ల తోటి ఎమ్మెల్యే గెలిచి అధికారులు దాహం తో ఎక్కువ మాట్లాడుతున్నావని ప్రకాష్ రెడ్డిని విమర్శించారు. ఇలానే మాట్లాడితే తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా నిన్ను ఎండబెట్టడం , ధర్నాలు రాస్తారోకోలు చేయడం జరుగుతుందని హెచ్చరించారు. భారత ప్రధాని నరేంద్ర మోడీ ఏబిసిడి వర్గీకరణకు హైదరాబాదులో జరిగిన విశ్వరూప నిండు సభలో మాట ఇవ్వడం జరిగిందని గుర్తు చేశారు. ఇచ్చిన మాటకు మా మాదిగ జాతి మాది ఉప జాతులు కట్టుబడి ఉండి బిజెపి పార్టీగెలుపు కోసం మద్దతు తెలపడంజరిగిందన్నారు. రేవూరి ప్రకాష్‌రెడ్డి నీకు మాట్లాడే విధానం తెలియకపోతే మందకృష్ణ దగ్గర నేర్చుకో అని సూచించారు. మరోసారి ఇష్టానుసారంగా నోరు జారితే మాదిగ చేతిలో శిక్ష తప్పదని హెచ్చరించారు.



బీజేవైఎం కళాశాలల విభాగం రాష్ట్ర కన్వీనర్‌గా మంద మహేష్

నవతెలంగాణ-గణపురం

బీజేవైఎం కళాశాలల విభాగం రాష్ట్ర కన్వీనర్‌గా మంద మహేష్ ను నియమించారు. గణపురం మండల కేంద్రానికి చెందిన మహేష్ అంచలంచలుగా ఎదుగుతూ ఏబీవీపీ కార్యకర్తగా పనిచేస్తూ అంచలం చెలుగా రాష్ట్రస్థాయికి ఎదిగారు. ఎన్నో విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం పోరాటాలు చేశారు. పోరాటాల ఫలితంగా అక్రమ కేసుల్లో ఇరికించి పోలీస్ స్టేషన్ చుట్టూ తిరుగుతూ తెలంగాణ సాధన పోరాటంలో చురుగ్గా పాల్గొని జైలు జీవితం కూడా అనుభవించారు. తన ఎన్నికకి సహకరించిన కేంద్ర మంత్రి బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి, బీజేవైఎం రాష్ట్ర అధ్యక్షుడు సేవెళ్ళ మహేందర్ బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి చందుపట్ల కీర్తి సత్యపాల్ రెడ్డి, బీజేపీ జిల్లా అధ్యక్షుడు ఎడునుతుల నిషీదర్ రెడ్డి, భూపాలపల్లి మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎరుకల గణపతి, బీజేపీ రాష్ట్ర నాయకులు నాగపురీ రాజమౌళిగౌడ్, వెన్నంపల్లి పాపయ్య, చదువు రాంచద్ర రెడ్డి, లింగంపల్లి ప్రసాద్ రావు బీజేవైఎం జిల్లా అధ్యక్షులు గొర్రె శేశి కుమార్ కు కృతజ్ఞతలు తెలిపారు.

కాంగ్రెస్ నాయకుల ఆశీర్వచనాలు

నవతెలంగాణ-మహాదేవపూర్

మండలం లోని అంబటిపల్లి గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ బండం ఎల్లారెడ్డి కుమార్తె మౌనిక రెడ్డి - పుప్పిరెడ్డి సనత్ రెడ్డి వివాహ వేడుక జరిగింది. వధూవరులను కాంగ్రెస్ పార్టీ నాయకులు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు కోట రాజబాబు, సహకార బ్యాంకు చైర్మన్ చల్ల తిరుపతిరెడ్డి, మహదేవపూర్ మండల్ యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కటకం అశోక్, ఎన్ఎస్యుఐ మండల ప్రెసిడెంట్ రంజిత్ రెడ్డి, మండల కాంగ్రెస్ కార్యదర్శి దేవేందర్ రెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు, పుప్పిరెడ్డి వెంకటరెడ్డి, రామ్ రెడ్డి, తదితరులు పాల్గొని ఆశీర్వదించాఉరు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

నవతెలంగాణ -తాడ్వాయి

మండలంలోని మేడారం, కొత్తూరు సబ్ స్టేషన్ లలో జాతరకు సంబంధించిన పవర్ ట్రాన్స్‌ఫార్మర్ల మార్చుట, మరమ్మత్తుల కారణంగా నేడు (శుక్రవారం) ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు, విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగుతుందని విద్యుత్ శాఖ, ఎన్పీడీసీఎల్ ఏఈ వేణు కుమాం ప్రకటనలో తెలిపారు. మేడారం, ఊరట్టం, నార్లాపూర్, వెంగళాపూర్, కాల్వపల్లి, బయ్యక్కపేట్ గ్రామపంచాయతీ పరిధి విద్యుత్ వినియోగదారులు సహకరించాలని కోరారు.

ప్రజలు అప్రమత్తంగా ఉండాలి : సీఐ రాజు

నవతెలంగాణ-ఏటూరునాగారం ఐటిడిఏ

ఎస్బిఐ పేరుతో సెల్ఫోన్‌లో వాట్సాప్ గ్రూపులో ఏపీకె ఫైల్ చక్కర్లు కొడు తుందని, అది డౌన్లోడ్ చేసుకుంటే బ్యాంకులో ఉన్న డబ్బులు మాయమ వుతాయని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని స్థానిక సీఐ రాజు తెలిపారు. ఎస్బిఐ బ్యాంకులో మీకు రివార్డ్స్ పేరిట నగదు పదివేల రూపాయలు వచ్చిం దని ఈ ఫైల్‌లో మెసేజ్ వస్తుందన్నారు. మెసేజ్ ని డౌన్లోడ్ చేసుకుంటే సెల్ సమాచారం సైబర్ దొంగ చేతికి వెళుతుందన్నారు. బ్యాంకు డబ్బులు క్షణాల్లో మాయం అవుతాయన్నారు. ఇటీవల కన్నాయిగూడెం మండలంలో ఒక వ్యక్తికి ఇలానే జరిగిందని తెలిపారు. ప్రజలు ఇలాంటి విషయాల్లో అప్ర మత్తంగా ఉండాలని సూచించారు.

క్షతగాత్రులకు కృష్ణమూర్తిగౌడ్ పరామర్శ

నవతెలంగాణ-దేవరుప్పుల

మండలం లోని సింగరాజుపల్లి గ్రామం టోల్ గేట్ సమీపంలో గురువారం రెండు కార్లు ఎదురెదురుగా ఢీకొన్న ఘటనలో హైద్రా బాద్‌కు చెందిన సాయిఅక్కడికక్కడే మరణించాడు. అదే హైద్రాబాద్‌కు చెందిన మరొ వ్యక్తి పరిస్తితి విషమంగా ఉంది. ఆ సంఘటనలో మండల కేంద్రంనికి చెందిన క్షతగాత్రులు దాసగాని రంజిత్ కుమార్, దాసగాని శివ,పాషా,భేటీ ప్రశాంత్,కారుపోతుల అజయ్, చింత సాయిలకు గాయాలు కాగా వారు జనగామ జిల్లా ఏరియా ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. విషయం తెలుసుకున్న పిఏసిఎస్ డైరెక్టర్ పెద్ది కృష్ణమూర్తి గౌడ్‌తో పాటు రెడ్డి రాజుల రమేష్, మండల యూత్ అధ్యక్షుడు ఉప్పుల అనిల్ కుమార్,తోటకూరి రమేష్, ఫతేపురం శేఖర్,కారుపోతుల యాకస్వామి,కారు పోతుల నరేష్,లొడంగి రాజు,లొడంగి అశోక్,కారు పోతుల సురేష్,బత్తిని నాగరాజు,రెడ్డి రాజుల ఎల్లప్ప,తదితరులున్నారు.

